# ప్రజాపాలన

సంపుటి 12 సంచిక 116 విశాఖపట్నం | ఆదివారం 10 జనవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523


# పూర్తి సమయం వెచ్చించే ప్రజాప్రతినిధులు కావాలి


## ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**పణాజి, జనవరి 9 (ప్రజాపాలన)** : ప్రజాస్వామ్యంలో చట్టసభల ప్రాముఖ్యత అత్యంత కీలకమని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. చట్టసభలు, ఈ సభ సభ్యులు ఎంత న్యాయబద్ధంగా వ్యవహరిస్తున్నారనేది పార్లమెంటరీ వ్యవస్థ పనితీరును, సమర్థతను ప్రతిబింబిస్తాయన్న ఆయన... దీంతో పాటుగా చట్టసభలపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. లేని పక్షంలో ప్రజల్లో ప్రజాప్రతినిధులపై నమ్మకం తగ్గిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గోవా శాసనసభ్యుల దినోత్సవం సందర్భంగా పణజీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి, రాజకీయాలు, ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం పార్ట్ టైమ్ సేవ కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. చట్టసభల సభ్యుల ప్రవర్తన, చట్టసభల పనితీరుపైనా ప్రజాస్వామ్యంపై ప్రజల గౌరవం ఆధారపడి ఉంటుందన్న ఆయన, దురదృష్టవశాత్తూ, పలుచోట్ల సభలు జరుగుతున్న తీరు, ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరుతో ప్రజల్లో గౌరవం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వీలైనంత త్వరగా సరిదిద్ది ప్రజల్లో సభలు, సభ్యులపై నమ్మకాన్ని పున:ప్రతిష్టించాల్సిన అవసరముందని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. స్వయం సాధికారతను కాస్తంత పక్కనపెట్టి ప్రజల బాగోగులు, వారి సంక్షేమమే ప్రజాప్రతినిధుల ప్రథమ ప్రాధాన్యంగా స్వీకరించాలన్న మిగతా 2లో..

# మన టీకాల కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది

## ప్రవాసి భారతీయ దివస్‌లో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, జనవరి 9 (ప్రజాపాలన)** : మానవజాతిని రక్షించేందుకు రెండు స్వదేశీ టీకాలతో భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. మన టీకాల కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తుండటమేగాక, అతిపెద్ద వ్యాక్సినేషన్ ప్రక్రియను ఎలా నిర్వహిస్తామని ఆసక్తిగా తిలకిస్తోందని తెలిపారు. 16వ ప్రవాసి భారతీయ దివస్ సదస్సును ప్రధాని మోదీ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత్‌లో ప్రజాస్వామ్యం బలంగా ఉందన్నారు. 'భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో.. పేదదైన, అక్షరాస్యత లేని ఆ దేశం విచ్ఛిన్నమవుతుందని అన్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యం అసాధ్యమని భావించారు. కానీ నేడు భారత్ ఐక్యమత్యమున్న దేశం. ప్రపంచంలో ఎక్కడైనా ప్రజాస్వామ్యం బలంగా, శక్తిమంతంగా, చురుగ్గా ఉందంటే.. అది భారత్‌లోనే' అని మోదీ తెలిపారు.

**ఔషధ కేంద్రంగా భారత్..**


కొవిడ్‌ను ఎదుర్కోవడంలో భారత్ ముందంజలో ఉందని మోదీ అన్నారు. మహమ్మారి సమయంలో దేశ ప్రజలందరూ కలిసికట్టుగా ఉన్నారని కొనియాడారు. ప్రపంచంలోనే అత్యధిక రికవరీ రేటు.. అతి తక్కువ మరణాల రేటు ఉన్న దేశాల్లో మనది కూడా ఒకటని తెలిపారు. మానవజాతిని కరోనా వైరస్ నుంచి రక్షించేందుకు ఒకటి కాదు.. రెండు స్వదేశీ టీకాలతో భారత్ సిద్ధంగా ఉందన్నారు. ఇప్పుడు భారత్.. ప్రపంచ ఔషధ కేంద్రంగా మారిందని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న దేశాలకు మిగతా 2లో..

# పంచాయతీ ఎన్నికలపై హౌస్‌మోషన్ పిటిషన్

**అమరావతి, జనవరి 9 (ప్రజాపాలన)** : ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ, స్థానిక ఎన్నికల నిర్వహణ విషయంలో రోజురోజుకీ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల షెడ్యూలును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) శుక్రవారం రాత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ప్రొసీడింగ్స్ ఇచ్చారు. తాజాగా పంచాయతీ ఎన్నికల ప్రకటనపై రాష్ట్ర సర్కారు హైకోర్టును ఆశ్రయించింది. ఎస్ఈసీ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టనున్నట్లు ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు జరపాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ గతంలోనే ప్రొసీడింగ్స్ ఇచ్చిన విషయం తెలిసిందే. వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కరోనా పరిస్థితులు, టీకా షెడ్యూల్ వల్ల ప్రస్తుతం ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని.. ప్రొసీడింగ్స్‌ని నిలిపివేయాలని న్యాయస్థానాన్ని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు, ఇరువర్గాలు కూర్చుని ఎన్నికల నిర్వహణపై మాట్లాడుకోవాలని.. ముగ్గురు సీనియర్ అధికారులను ఎస్ఈసీ వద్దకు మిగతా 2లో..

# దీదీ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయ్!

## భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



**కత్వా, జనవరి 9 (ప్రజాపాలన)** : బెంగాల్‌లో తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రైతులకు న్యాయం చేస్తామని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పట్టుకోల్పోతున్న విషయాన్ని గ్రహించే దీదీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు అంగీకరించాల్సి వచ్చిందన్నారు. కానీ, ఇప్పటికే ఈ పథకం అమలులో చాలా జాప్యం జరిగిపోయిందని విమర్శించారు. శనివారం ఆయన 'కృషక్ సురక్ష అభియాన్' పేరుతో నిర్వహించిన రైతుల సభలో ప్రసంగించారు. పీఎం కిసాన్ పథకాన్ని రాష్ట్రంలో ఇప్పటివరకు అమలు చేయని మమతా బెనర్జీ ప్రభుత్వం.. ఇటీవల దీనిపై తన వైఖరిని మార్చుకున్న విషయం తెలిసిందే. కత్వాలో రైతు ర్యాలీని చూస్తుంటే.. మమతా బెనర్జీ ప్రభుత్వం ఇక రోజులు లెక్కపెట్టుకుంటున్నట్టు స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే దీదీ సర్కార్‌ను సాగనంపి రాష్ట్రంలో భాజపా ప్రభుత్వాన్ని మిగతా 2లో..

# ఎన్నికల నిర్వహణతో సీఎంకు ఏంటి సంబంధం?

## టీడీపీ అధినేత చంద్రబాబు



**అమరావతి, జనవరి 9 (ప్రజాపాలన)** : ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికలను స్వాగతిస్తున్నామని.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని నియంత్రించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎవరని ఆయన నిలదీశారు. అసలు పంచాయతీ ఎన్నికల నిర్వహణకు, సీఎంకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. తాజాగా ఎస్ఈసీ జారీ చేసిన పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌పై ఆ పార్టీకి చెందిన పార్లమెంటరీ, శాసనసభ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు, పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ మిగతా 2లో..

# ఢిల్లీలో కోళ్ల దిగుమతిపై నిషేధం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జనవరి 9 (ప్రజాపాలన)** : దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ కలవరపెడుతోంది. ఇప్పటికే ఏడు రాష్ట్రాల్లో ఈ వ్యాధి నిర్ధారణ అయినట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో దిల్లీ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. దేశ రాజధాని లోకి లైవ్ బర్డ్స్ దిగుమతులను తాత్కాలికంగా నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం అరవింద్ కేజ్రీవాల్ ఓ ప్రకటనలో తెలిపారు. కాగా దిల్లీలో ఇప్పటి వరకు ఒక్క బర్డ్‌ఫ్లూ కేసు కూడా నమోదు కాలేదని సమాచారం. 'దిల్లీలో ఇప్పటి వరకూ పక్షుల నుంచి 104 నమూనాలను సేకరించాం. వాటిని పరీక్షల నిమిత్తం జలంధర్‌లోని లేబొరేటరీకి పంపించాం. మేం పంపిన నమూనాల్లో ఎలాంటి బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేవని గుర్తించారు. లేబొరేటరీ నుంచి పూర్తిస్థాయి ఫలితాలు ఆదివారం మాకు అందుతాయి. ఆయా నివేదికలను బట్టి మేం తదుపరి చర్యలు తీసుకుంటాం' మిగతా 2లో..

# ప్రజారోగ్యాన్ని చెడగొట్టే పరిశ్రమలొద్దు: పవన్



**అనంతపురం, జనవరి 9 (ప్రజాపాలన)** : ప్రభుత్వ విధానాలు సరిగా లేనప్పుడే ప్రశ్నిస్తామని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. సిద్ధాంతాలతోనే రాజకీయాలు చేస్తామని, వాటి కోసమే పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వైకాపా నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, తాను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ మాటలు తూలనని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తనను సంస్కారవంతంగా పెంచారని ఆయన అన్నారు. వందలు, వేల కోట్లు సంపాదిస్తే నాయకులు సుఖంగా ఉంటారా? అని ప్రశ్నించారు. తూర్పుగోదావరి జిల్లా తుని నియోజకవర్గంలోని తొండంగి మండలం వలసపాకలో దివిస్ పరిశ్రమ ఏర్పాటును నిరసిస్తూ స్థానికులు చేస్తున్న ఆందోళనకు పవన్ మద్దతు తెలిపారు. బాధితులను పరామర్శించి మిగతా 2లో..




## మన టీకాల కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

మనం మందులను సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఒకప్పుడు పీపీఈ కిట్లు, ఎన్95 మాస్కులు తదితర సామగ్రిని దిగుమతి చేసుకునే మనం.. ఇప్పుడు దేశీయంగానే తయారుచేసుకునే స్థాయికి ఎదిగామన్నారు.

**ప్రవాసులకు అండగా..**

'నేడు ప్రపంచంలోనే ఎక్కడున్నా సరే మనమంతా ఇంటర్నెట్ సాయంతో కలిసే ఉంటున్నాం. విదేశాల్లో ఉన్న ప్రవాసి భారతీయులకు ప్రభుత్వం, దేశం ఎప్పుడూ అండగా ఉంటుంది. కరోనా సమయంలో విదేశాల్లో చిక్కుకున్న 45లక్షల మందిని వందే భారత్ మిషన్ ద్వారా స్వదేశానికి తీసుకొచ్చాం' అని మోదీ తెలిపారు.

**అవినీతికి సాంకేతికతతో చెక్..**

దేశంలో అవినీతిని పారదోలేందుకు సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు మోదీ చెప్పారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ చేస్తున్నామని తెలిపారు.

## పంచాయతీ ఎన్నికలపై హౌస్‌మోషన్ పిటిషన్

(మొదటిపేజీ తరువాయి)

పంపాలని ప్రభుత్వా నికి సూచించింది. హైకోర్టు ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై చర్చించేందుకు సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ నేతృత్వంలోని బృందం ఎస్ఈసీని శుక్రవారం కలిసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సిన అవసరాన్ని సీఎస్‌కు ఎస్ఈసీ వివరించారు. కరోనా జాగ్రత్తలు తీసుకుంటూ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలని సీఎస్‌కు సూచించారు. మరోవైపు ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణకు ఉన్న ఇబ్బందులను ఎస్ఈసీకి సీఎస్ వివరించారు. ఫిబ్రవరిలో ఎన్నికలకు సన్నద్ధం కాలేమని.. ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని ఎస్ఈసీకి సీఎస్ వివరించారు. ఎన్నికలను మరికొన్నాళ్లు వాయిదా వేయాలని అధికారులు బృందం ఎస్ఈసీని కోరింది. ఎస్ఈసీతో ప్రతినిధుల బృందం భేటీ ముగిసిన కొన్ని గంటల వ్యవధిలోనే అనూహ్యంగా నాలుగు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. తాజాగా ఈ ప్రకటనను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి హైకోర్టును ఆశ్రయించింది.

## ఎన్నికల నిర్వహణతో సీఎంకు ఏంటి సంబంధం?

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఆన్‌లైన్‌లోనూ నామినేషన్లు స్వీకరించాలని చంద్రబాబు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. పూర్తిగా కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నిర్వహణలో గ్రామ వాలంటీర్లకు ఎలాంటి భాగస్వామ్యం కల్పించవద్దని.. గతంలో ఎన్నికల విధులకు సిఫార్సు చేసిన అధికారులను తప్పించాలన్నారు. గతంలో జరిగిన బలవంతపు ఏకగ్రీవాలను రద్దు చేసి అన్ని స్థానాలకు మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఎన్నికల్లో పోలీసులు, అధికారులు నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. ఎన్నికల కోడ్ వల్ల సీఎం ఇక ఇంటికే పరిమితమవుతారని.. తెదేపా నాయకులెవరూ భయపడొద్దన్నారు. అవసరమైతే తాను సైతం క్షేత్రస్థాయికి వస్తానని పార్టీ శ్రేణులకు చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## దీదీ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయ్!

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేయాలని చూస్తున్నట్టు అర్థమవుతోందని చెప్పారు. మరోవైపు, రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న వేళ అధికారం నిలబెట్టుకోవాలని తృణమూల్ కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా.. ఈసారి పాగా వేయాలని భాజపా దూకుడుగా ముందుకెళ్తోంది. ఇప్పటికే సువేందు అధికారి సహా దాదాపు 60మందికి పైగా నేతలు తృణమూల్ కాంగ్రెస్‌ను వీడి కమలం గూటికి చేరారు. ఈ తరుణంలో ఇరు పార్టీల మధ్య తీవ్ర మాటల యుద్ధం కొనసాగుతోంది.

## ఢిల్లీలో కోళ్ల దిగుమతిపై నిషేధం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

(మొదటిపేజీ తరువాయి)

అని చెప్పారు. కాగా, ఢిల్లీలోని మయూర్ విహార్ పార్కులో గత మూడు నాలుగు రోజులుగా దాదాపు వంద కాకులు చనిపోవడం గమనార్హం. కాకుల మరణాల విషయమై ర్యాపిడ్ ప్రతిస్పందన బృందాలు విచారణ జరుపుతున్నాయని కేజ్రీవాల్ చెప్పారు. ఢిల్లీవ్యాప్తంగా ప్రతి జిల్లాలో మేజిస్ట్రేట్ నేతృత్వంలో ఓ పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేజ్రీవాల్ ప్రకటించారు. ఢిల్లీలోని అన్ని పౌల్ట్రీ మార్కెట్లపై వెటర్నరీ వైద్య బృందాల పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా ఘాజీపూర్‌లోని పౌల్ట్రీ మార్కెట్ పది రోజుల పాటు మూసేసినట్లు వెల్లడించారు. కాగా దేశవ్యాప్తంగా కేరళ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి జరుగుతున్నట్లు కేంద్రం శనివారం స్పష్టం చేసింది. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది. కేరళలో ఇప్పటి వరకు వేలాది కోళ్లు, బాతులు మరణించడం ఆందోళన కలిగిస్తోంది.

# పూర్తి సమయం వెచ్చించే ప్రజాప్రతినిధులు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉపరాష్ట్రపతి, ప్రజలకోసం సమయం వెచ్చించలేని వారు దయచేసి రాజకీయాల్లోకి, చట్టసభల్లోకి అడుగుపెట్టొద్దని తన ఆలోచనను ఉపరాష్ట్రపతి నొక్కి చెప్పారు. ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలను అర్థం చేసుకుని, వారి ఆకాంక్షలను సభల్లో ప్రతిబింబిం జేస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలన్న ఆయన, మాటలతో మెప్పించి, ఒప్పించగల సమర్థతతో పాటు నైతిక ప్రవర్తనను కూడా ప్రజాప్రతినిధులు కలిగి ఉండాలని సూచించారు. చట్టసభల్లోని వివిధ అంశాలపై సవివరణాత్మకంగా, సానుకూలంగా చర్చించడం, తుది నిర్ణయం తీసుకోవడం అత్యంత అవసరమన్న ఉపరాష్ట్రపతి, సభలో అనవసరంగా రాద్ధాంతం చేయడం ద్వారా సాధించేది ఏదీ ఉండదని తెలిపారు. ప్రభుత్వాలను అంశాలవారిగా విమర్శించడం, నిలదీయడం మంచిదేనన్న ఆయన, కేవలం రాజకీయ ప్రయోజనాలకోసం సభల్లో గందరగోళం సృష్టించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటు చేస్తుందని తెలిపారు.దీనిపై అన్ని పార్టీలూ ఆలోచించాలని దిశానిర్దేశం చేశారు. సుదీర్ఘ పోరాటం తర్వాత విముక్తి పొంది, స్వతంత్ర రాష్ట్రంగా గోవా సాధిస్తున్న ప్రగతిని అభినందించిన ఉపరాష్ట్రపతి, దేశంలోనే అత్యంత ఎక్కువ తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా వృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా గోవా ప్రజలకు, ప్రభుత్వాలకు అభినందనలు తెలియజేశారు. 1963లో మొదటి అసెంబ్లీ ఎన్నికలనుంచి నేటి వరకు 57 ఏళ్లలో దాదాపుగా 30 ప్రభుత్వాలు ఏర్పాటు కావడం పట్ల విచారం వ్యక్త చేసిన ఆయన, ఇటువంటి రాజకీయ పరిస్థితులను సమర్థించడం చాలా కష్టమని, ఇది ప్రతికూల అవగాహనకు దారితీస్తుందని అభిప్రాయపడ్డారు. రాజకీయ స్థిరత్వం సాధించి ఉంటే గోవా మరింత మెరుగైన స్థితిలో ఉండేదన్న ఉపరాష్ట్రపతి, ఈ స్థిరత్వాన్ని ఇకనైనా సాధించేందుకు అన్ని భాగస్వామ్య పక్షాలు, మరీ ముఖ్యంగా శాసనసభ్యులు లోతుగా విశ్లేషించుకోవాలని ఆకాంక్షించారు. దేశంలో ఉత్తమ రాష్ట్రంగా నిలవాలంటే ఈ సవాళ్లను పరిష్కరించుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్న ఆయన, ఈ 30 ప్రభుత్వాల్లో 11 ప్రభుత్వాలు ఏడాదికన్నా తక్కువ సమయం (ఆరు రోజుల నుంచి 334 రోజుల వరకు) అధికారంలో ఉండటాన్ని కూడా ప్రస్తావించారు. కేవలం 3 ప్రభుత్వాలే ఐదేళ్ల పూర్తి సమయాన్ని పూర్తి చేయడం, ఐదుసార్లు (639 రోజులపాటు) రాష్ట్రపతి పాలనలో రాష్ట్రం ఉన్న విషయాలనూ ఆయన ఉటంకించారు. గోవా అభివృద్ధిలో గనుల తవ్వకం పోషిస్తున్న పాత్రను ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, భూమి పరిమిత పరిమాణంలో అందుబాటులో ఉండటం కారణంగా.. పర్యావరణ సమస్యలను దృష్టిలో ఉంచుకుంటూ.. సుస్థిర ఆర్థికాభివృద్ధి దిశగా రాష్ట్రం పురోగమించాలని ఆకాంక్షించారు.సాంకేతిక పరిజ్ఞానం, జీవ సాంకేతిక పరిజ్ఞానం, అంకుర సంస్థల వంటి వాటిని ప్రోత్సహిస్తూ, మానవ వనరులకు అవసరమైన నైపుణ్యాన్ని అందిస్తూ మరింత ముందుకు దూసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి గోవా గవర్నర్ భగత్ సింగ్ కోశ్యారీ, గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్, గోవా శాసన సభాపతి రాజేశ్ పాట్నేకర్, శాసన సభ వ్యవహారాల మంత్రి మావిన్ గుదిన్హో, విపక్షనేత దిగంబర్ కామత్, వివిధ రంగాల ప్రతినిధులు, పాత్రికేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ శాసన సభ్యులను, పాతతరం మాజీ శాసనసభ్యులను ఉపరాష్ట్రపతి సన్మానించారు.

# ప్రమాణస్వీకారానికి ట్రంప్ రాకపోవడమే మంచిది

### ఆయన అసమర్థ అధ్యక్షుడు : బైడెన్



**వాషింగ్టన్ :** అమెరికా చరిత్రలోనే అత్యంత అసమర్థ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అని కాబోయే అధ్యక్షుడు జో బైడెన్ దుయ్యబట్టారు. ప్రెసిడెంట్ పదవిలో కొనసాగేందుకు తగిన వ్యక్తి కాదని అన్నారు. ఈ సందర్భంగా బైడెన్ ప్రమాణస్వీకారానికి హాజరుకాబోనని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను స్వాగతించారు. ఆయన రాకపోవడమని మంచిదని బైడెన్ ఎద్దేవా చేశారు. 'ప్రమాణస్వీకారానికి రాబోనని ట్రంప్ అన్నట్లు తెలిసింది. చాలా కొన్ని విషయాల్లో మాత్రమే మా ఇద్దరి అభిప్రాయాలు ఒకేలా ఉంటాయి. అందులో ఇది ఒకటి. ఆయన కార్యక్రమానికి రాకపోవడమే మంచిది. ఆయన ఈ దేశానికి ఇబ్బందికరంగా మారారు. తన చేష్టలతో మమ్మల్ని కూడా ఇబ్బందిపెడుతున్నారు. అధ్యక్ష పదవిలో కొనసాగేందుకు ఆయన అర్హుడు కాదు' అని డెలావేర్‌లో విలేకరులతో మాట్లాడుతూ బైడెన్ అన్నారు. దేశ చరిత్రలోనే అత్యంత అసమర్థ అధ్యక్షుడు ఆయనే అని ట్రంప్‌పై ధ్వజమెత్తారు. ఇప్పుడు యావత్ అమెరికా ప్రజలు ఆయన ఎప్పుడెప్పుడా దిగిపోతారా అని చూస్తున్నారని బైడెన్ అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్‌పై అభిశంసన వార్తలపై ప్రశ్నించగా.. అది పూర్తిగా కాంగ్రెస్‌కు సంబంధించిన విషయమని, దీనిపై ఉభయ సభలు సంయుక్తంగా నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు. అయితే తాను కూడా ట్రంప్ అధ్యక్ష పదవిని వీడే రోజు కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. అయితే ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్‌ను ప్రమాణస్వీకారానికి ఆహ్వానిస్తానని బైడెన్ చెప్పారు. మరికొద్ది రోజుల్లో పదవీకాలం పూర్తిచేసుకునే ట్రంప్.. చివరి రోజుల్లో తన విపరీత చర్యలతో భంగపాటుకు గురవుతున్నారు. అగ్రరాజ్యానికి తలవొంపులు తెచ్చేలా ఇటీవల ఆ దేశ క్యాపిటల్ భవనంపై ట్రంప్ మద్దతుదారులు దాడి చేసిన విషయం తెలిసిందే. దీంతో అధ్యక్షుడిపై వ్యతిరేకత తారస్థాయికి చేరింది. ఆయనను పదవి నుంచి తొలగించాలని అటు డెమొక్రాట్లతో పాటు సొంత పార్టీ నేతలు కూడా డిమాండ్ చేయడం గమనార్హం. ట్రంప్ తనంతట తానే పదవికి రాజీనామా చేయాలని, లేదంటే అభిశంసన తీసుకొస్తామని అమెరికా చట్టసభ్యులు అంటున్నారు. మరోవైపు క్యాపిటల్ భవనంపై దాడి నేపథ్యంలో ఆయన ట్విటర్ ఖాతాను శాశ్వతంగా నిషేధిస్తున్నట్లు ఆ సోషల్‌మీడియా సంస్థ ప్రకటించింది.

## ఇక నుండి కొండవీడు కోటకు ప్రవేశ రుసుము



**గుంటూరు, జనవరి 9 (ప్రజాపాలన) :** గుంటూరు జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఉన్న కొండవీడు కోటలో ప్రవేశానికి పర్యాటకుల నుంచి ప్రవేశ రుసుము వసూలు చేయాలని అటవీ శాఖ అధికారులు నిర్ణయించారు. శనివారం కొండవీడు కోట వద్ద టోల్ గేట్ ను డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర రావు ప్రారంభించారు. నేటి నుండి ప్రవేశ రుసుమును వసూలు చేస్తారు. ఈ సందర్భంగా వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కొండవీడు కోట ను సందర్శించే యాత్రికుల నుంచి పర్యావరణ పరిరక్షణ రుసుము పేరుతో వసూలు చేస్తున్నారు. బైక్‌లకు, ఆటోలకు పది రూపాయల చొప్పున, కార్లు, జీపులకు 20 రూపాయలు, బస్సు, లారీ లాంటి వాహనాలకు 50 రూపాయల చొప్పున, వసూలు చేస్తామని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర రావు ఓ ప్రకటనలో తెలిపారు. అటవీశాఖ కొండవీడు కోటలో చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, అవి త్వరలో పూర్తవుతాయని అన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొండవీడు కోట అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేసిందని, ప్రవేశ రుసుము వసూలు వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుందనీ, అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా నివారించవచ్చని వివరించారు. ఈ టోల్ గేట్ ప్రారంభ కార్యక్రమంలో కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి, కొండవీడు బీట్ ఆఫీసర్ ఎం.సతీష్ బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.2వేలు తగ్గిన బంగారం

**న్యూఢిల్లీ (ప్రజాపాలన) :** దేశీయంగా బులియన్ మార్కెట్‌లో బంగారం ధర భారీగా తగ్గింది. శుక్రవారం ఫ్యూచర్స్ మార్కెట్ ట్రేడింగ్‌లో ఫిబ్రవరిలో 10 గ్రాముల బంగారంపై ధర రూ.2,086 తగ్గి రూ.48,818 వద్ద ట్రేడింగ్ అయ్యింది. దీన్ని బట్టి భవిష్యత్‌లో బంగారం ధరలు భారీగా తగ్గే సంకేతాలు కనబడుతున్నాయి. కాగా వెండి ధర కూడా దిగివచ్చింది. 8.8 శాతం లేదా రూ.6,100 కోల్పోయి రూ.63,850గా నమోదయ్యింది. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలపడుతుండటంతో బులియన్ మార్కెట్‌పై ప్రభావం పడుతున్నదని నిపుణులు చెబుతున్నారు. కాగా దేశ రాజధాని ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.49,650గా నమోదు కాగా, 24 క్యారెట్ల ధర 54,160కు పలికింది.

## వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎదుట వంగవీటి రాధా అనుచరుల ఆందోళన

**విజయవాడ, జనవరి 9 (ప్రజాపాలన) :** వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎదుట టీడీపీ నేత వంగవీటి రాధా అనుచరుల ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, వంగవీటి రాధా వర్గీయుల తోపులాటకు దిగారు. దీంతో ఇరువర్గాలను పోలీసులు అదుపు చేశారు. ఈ ఘర్షణలో అబ్బయ్యచౌదరి అనుచరులకు గాయాలయ్యాయి. దీంతో వెంటనే పోలీసులు ఆస్పత్రికి తరలించారు. హనుమాన్‌జంక్షన్‌లో వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, టీడీపీ నేత వంగవీటి రాధా వాహనాలు ఎదురుపడ్డాయి. వంగవీటి రాధా కారును అడ్డం తీయమని ఎమ్మెల్యే అనుచరులు నోటి దురుసుగా ప్రవర్తించారు. దాంతో వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, వంగవీటి రాధా వర్గీయులు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో ఎమ్మెల్యే అనుచరుడికి గాయాలయ్యాయి. అక్కడ కొద్దిసేపు పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు సమాచారం తెలుసుకుని సంఘటన స్థలానికి వచ్చి అబ్బయ్యచౌదరి, వంగవీటి రాధాకు సర్దిచెప్పి ఒకే కారులో పంపించారు.

## మంత్రులను బర్తరఫ్ చేయాలి: దేవినేని ఉమ



**అమరావతి, జనవరి 9 (ప్రజాపాలన) :** బలవంతపు ఎకగ్రీవాలు రద్దు చేసి రీనోటిఫికేషన్ ఇవ్వాలని మాజీమంత్రి దేవినేని ఉమ డిమాండ్ చేశారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాజ్యాంగ వ్యవస్థలను కించపరుస్తున్న మంత్రులను బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల షెడ్యూల్ తర్వాత సీఎస్ ఆథిత్యనాథ్ ఎలా ఉత్తరాలు రాస్తారు? అని దేవినేని ఉమ ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు వివాదాస్పదంగా మారాయి. ఎన్నికల సంఘం కమిషన్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఆకస్మిక నిర్ణయం తీసుకున్నారు. కోర్టు సూచనలు, ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వ అధికారులు కలిసి వెళ్లిన కొద్ది సేపటికే రమేశ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. అయితే నిమ్మగడ్డ నిర్ణయాన్ని, ఎన్నికలను ప్రభుత్వం వ్యతిరేస్తోంది.

# ప్రజారోగ్యాన్ని చెడగొట్టే పరిశ్రమలొద్దు: పవన్

(మొదటిపేజీ తరువాయి)

వారికి భరోసా ఇచ్చారు. అనంతరం కొత్తపాకలలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తనకు ఓటు వేయకున్నా సైద్ధాంతిక బలంతోనే నిలబడ్డానని అన్నారు. తనకు ఆస్తులు, అధికారాలు అక్కర్లేదని, ప్రజల కోసం పని చేస్తానని తెలిపారు. కష్టపడి పని చేసి పిల్లలకు ఏమైనా ఇవ్వొచ్చని, కానీ, ఆరోగ్యం ఇవ్వగలమా? అని పవన్ ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టే పరిశ్రమలు వద్దని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. "నేను పారిశ్రామికీకరణ కోరుకునే వ్యక్తిని. కాలుష్యం దృష్ట్యా దివిస్ పరిశ్రమ వద్దని గతంలో మీరే డిమాండ్ చేశారు. అలాంటి పరిశ్రమలకు ఇప్పుడు మీరే అనుమతులు ఇస్తున్నారు. దివిస్ పరిశ్రమ నుంచి పెద్దమొత్తంలో కాలుష్య జలాలు వస్తాయి. వీటివల్ల సముద్ర జీవులు చనిపోతాయి. కాలుష్య జలాలను శుద్ధి చేసే విధానాలను ప్రోత్సహించాలి. అలాకాకుండా మీ లాభాల వేటలో పేదప్రజలను రోడ్డుపైకి తెస్తున్నారు" అని పవన్ మండిపడ్డారు. రాజకీయ నాయకులకు ప్రజలే విలువలు నేర్పించాలని పవన్ వ్యాఖ్యానించారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు." అనేక మంది నుంచి వేల ఎకరాలు తీసుకొని పరిశ్రమలు పెట్టారు. దివిస్ పరిశ్రమకు 690 ఎకరాలు ఇచ్చారు.. వచ్చిన ఉద్యోగాలు ఎన్ని? దివీస్‌లో మొత్తం 1,500 మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాలుష్య పరిశ్రమలు తెస్తే ప్రజలకు ఎక్కడికి వెళ్లాలి? మేం కుల, కుటుంబ రాజకీయాలు చేయం. వేల కోట్లు సంపాదించాలనే కోరిక నాకు లేదు. సామాజిక ప్రభావ అంచనా వేయకుండా పరిశ్రమలకు భూములు ఇస్తారా? వైకాపాకు చెందిన రాంకీ ద్వారా అంచనా వేయించారు. దివీస్ పరిశ్రమ కాలుష్యం మత్స్య సంపదను నాశనం చేయదని హామీ ఇవ్వాలి. కాలుష్యం వల్ల ప్రజలకు ఎలాంటి వ్యాధులూ రావని హామీ ఇవ్వాలి" అని పవన్ డిమాండ్ చేశారు. మన దేశంలో పర్యావరణ చట్టాలు చాలా బలహీనంగా ఉన్నాయని, ఇంత కాలుష్యం వెదజల్లుతుంటే పీసీబీలు ఏం చేస్తున్నాయని పవన్ ప్రశ్నించారు. కాలుష్యం వల్ల వచ్చే వ్యాధులకు ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. "వ్యాధులు లేని సమాజాన్ని కోరుకుంటున్నాం. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను రానివ్వబోమని మీరే చెప్పారు. దివిస్ పరిశ్రమ వల్ల విపరీతమైన కాలుష్యం వస్తుంది. కాలుష్య జలాలు రావని దివిస్ యాజమాన్యం హామీ ఇవ్వగలదా?" అని పవన్ ప్రశ్నించారు.

## అండగా ఉంటా అధైర్యపడవద్దు: టిడిపి ఇంచార్జి



**వేటపాలెం, ప్రజాపాలన :** అండగా ఉంటా అధైర్యపడవద్దు అని చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యడం బాలాజీ అన్నారు శనివారం మండలంలోని దేశాయిపేట టిడిపి అధ్యక్షులుగా సేవలందిస్తున్న పింజల పోలయ్య అనారోగ్యానికి గురియైన కారణంగా ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. పోలయ్య మంచి నిబద్ధత గల చేనేత కార్మికుడు అని వారికి అండగా ఉండేందుకు కావాల్సిన సహాయ సహకారాలు వ్యక్తిగతంగా అందజేస్తానని చెప్పారు. అందులో భాగంగా ఇంటికి సరిపడా నిత్యావసర వస్తువులతో పాటు చికిత్స చేయించే బాధ్యత తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి కార్యకర్తలు నాయకులు బాలాజీని కలిశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్ణ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు వీరభద్రయ్య, గుత్తి వీరప్రసాద్, సంజీవరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో ఎంతో మేలు : ఆది వినయ్‌కుమార్



**కైకలూరు (ప్రజాపాలన ) :** క్రీడలు శారీరిక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు తనయులు దూలం ఆది వినయ్‌కుమార్ తెలిపారు. రూరల్ పోలీస్ వారి ఆధ్వర్యంలో జిల్లాఎస్పీ వారి ఆదేశాల మేరకు గుమ్మళ్లపాడు గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా వాలీ బాల్‌టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఎంపిపి అభ్యర్థి అడవి కృష్ణ, జెడ్‌పిటిసి అభ్యర్థి కురేళ్ళ బేబీలు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలు దోహదం చేస్తాయన్నారు. రూరల్ ఎస్సై రామకృష్ణ, రాష్ట్ర నాయకులు బడ్డు నోబుల్, కొట్టాడ ఎంపీటీసీ అభ్యర్థి సిద్దబత్తిన సువర్ణ, నిమ్మల సాయి, ఎంపిటిసి అభ్యర్థి ఘంటసాల నాగమణి, ఘంటసాల జగన్నాథం, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె నుండి తెనాలి వరకు ఎలక్ట్రికల్ లైన్ల ఏర్పాటు



**రేపల్లె (ప్రజాపాలన) :** రేపల్లె నుండి తెనాలి డివిజన్ వరకు నూతనంగా ఎలక్ట్రికల్ లైన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డివిజనల్ రీజినల్ మేనేజర్ మోహన్‌రాజా శనివారం లైన్‌లను పరిశీలించారు. సత్వరమే పనులు పూర్తిచేసి, పూర్తిస్థాయిలో విద్యుత్తు ద్వారా రైళ్ళను నడిపే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎడిఆర్‌ఎం. రామ్‌మెహర్, సీనియర్ డిఓఎమ్ వి. రాంబాబు, సీనియర్ డిఈఈటిఆర్డి శ్రీనివాసు ఆయన వెంట ఉన్నారు. అనంతరం రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక, సిపిఎం ఆధ్వర్యంలో రైళ్లను పునరుద్ధరించాలని, రైళ్ల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఎంకు వినతిపత్రం అందించారు. కోవిడ్ నేపథ్యంలో రైలు లేక బస్సు సర్వీసు ఆటో ద్వారా పేదలు ప్రయాణాలు చేయలేకపోతున్నారని, చార్జీల ధరలు ఎక్కువగా ఉండటంతో పేదలకు భారంగా ఉంటుందని సిపిఎం డివిజన్ కార్యదర్శి మణిలాల్ తెలిపారు. రేపల్లె నుండి హైదరాబాద్ డెల్టా ఎక్స్ప్రెస్ సమయాలను మార్చాలని, గతంలో రాత్రి 9: 20 నిమిషాలకు రేపల్లె నుండి బయలుదేరే సమయాన్ని పునరుద్ధరించాలని పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ ఎడ్లపల్లి కిషోర్ వివరించారు.

# టోల్ గేట్ వద్ద బారులు తీరిన వాహనాలు



**కంచికచర్ల, జనవరి9, ప్రజాపాలన:** మండలపరిధిలో కీ సర హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలతో కంచిక చర్ల నెహ్రూ సెంటర్ వద్ద ఏర్పడిన వాహనాల రద్దీ సంక్రాంతి సెలవుల తో హైదరాబాద్ నుండి వచ్చే వా హనాలతో జాతీయ రహదారి రద్దీటోల్ గేటు వద్ద వాహనాల రద్దీతో ట్రాఫిక్ జామ్‌అయినది తెలుగువారి ముఖ్యమైన పండుగల లో సంక్రాంతిపండుగ సంద ర్భంగా సెలవులు కావడంతో హైదరాబాదులో స్థిరప డిన కోస్తా వాసులు సొంత ప్రాంతాలకు వస్తుండటంతో జాతీయ రహదారి వాహనాల రద్దీతో కిక్కిరిసి పోయింది. శనివారం నుండి విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. దీనికితోడు హైదరాబాదు తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగులుగా, ఇతర రంగాల్లో స్థిర పడిన వారు శనివారం, ఆదివారం వరుసగా రెండు రోజులు సెలవు కా వ డంతో పాటు మంగళవారం నుండి సంక్రాంతి సెలవు లు కూడా ఉండటంతో సొంత ప్రాంతాలకు బయలు దేరారు. శనివారం తెల్లవారుజామున హైదరాబాదు నుండి సొంత వాహనాల్లో కోస్తా ప్రాంతాలకు బయలు దేరిన వాహనాలు ఉదయం 10 గంటలకల్లా జిల్లాకు చేరుకున్నాయి. దీంతో హైదరాబాద్ నుండి విజయ వాడ వైపు వచ్చే 65వ నంబరు జాతీయ రహదారి శనివారం ఉదయం నుండే వంద లాది కార్లు రాకతో కిక్కిరిసిపోయింది.

ఎక్కువ మంది సొంత కార్లలో కోస్తా ప్రాంతాలకు బయల్దేరడంతో జిల్లాలోని జగ్గయ్య పేట పరిధిలోగల గట్టు భీమవరం . కంచికచర్ల మండలం కేసర టోల్గేట్ వద్ద వాహనాల రద్దీ ఏర్పడింది. ఈ టోల్ గేట్ వద్ద ఫాస్ట్ టాగ్ సర్వర్ సిగ్నల్ అందకపో వడంతో వాహనాల రద్దీ దారులుగా ఏర్పడింది. టోల్ గేట్ సిబ్బంది అదనంగా మరో రెండు కౌంటర్లు ఏర్పా టు చేసినప్పటికీ ఎక్కువ వాహనాలు ఒకేసారి రావ డంతో టోల్గేటు వద్ద రద్దీ ఏర్పడిందిఅలాగే నందిగామ కంచికచర్ల పరిటాల కీసర ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ మూలపాడు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ అలాగే విజయ వాడ రూరల్ మండలం గొల్లపూడి త దితర గ్రామాల వద్ద కూడా విజయవాడ వైపు వెళ్ళే వాహనాలతో రద్దీ ఏర్పడి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జాతీయ రహదారిపై ఒకేసారి వాహనాలు రావడంతో చీమలదండులా ఒకదాని వెనుక ఒకటి వవాహనాలు ప్రయాణించాయి ఈ క్రమంలో ఇబ్రహీం పట్నం మండలం మూలపాడు కేతనకొండ గ్రామాల పరిధిలో పలు వాహనాలు ఒకదానికి ఒకటి వెనుక నుండి ఢీకొన్న సంఘటనలు ఉన్నాయి.

## కృష్ణారివర్ బోర్డును కర్నూలులోనే పెట్టాలి : తులసిరెడ్డి



**కడప, జనవరి 9 (ప్రజాపాలన) :** సిఎం జగన్ పాలనలో రాయలసీమకు అన్యాయం జరుగుతోందని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వేంపల్లెలో అయన విలేకరులతో మాట్లాడుతూ కృష్ణానది యాజమాన్యం బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో కాకుండా విశాఖలో పెట్టాలని నిర్ణయించడాన్ని ఆయన ఖండించారు. కేంద్రంతో పోరాడి రాయలసీమకు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు తెప్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అలాగే కడప జిల్లాకు స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయడంలోనూ వైఫల్యం చెందిందని విమర్శించారు. రాయలసీమకే తలమానికమైనా ధర్మల్ పవర్ ప్లాంట్ జగన్ పాలనలో మూతపడిందన్నారు. రాయలసీమ వాసులకు ఏమాత్రం సౌకర్యం కాని, దూరంగా ఉన్న విశాఖకు రాజధాని తరలించాలనే నిర్ణయం రాయలసీమకు శావమని తెలిపారు. కృష్ణానది యాజమాన్యం బోర్డును రాయలసీమలో కాకుండా విశాఖలో పెట్టాలని కృష్ణానది బోర్డుకు రాష్ట్రప్రభుత్వం లేఖ రాయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. కృష్ణానదికి సంబంధించిన శ్రీశైలం రిజర్వాయర్ ప్రధానమైందని, రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సాగునీటి అవసరాలకు సంబంధించిన తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులన్నీ శ్రీశైలం రిజర్వాయర్ మీదే ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం, తెలంగాణ నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులు పాలమూరు-రంగారెడ్డి-దిండి ఎత్తిపోతల పథకం కూడా శ్రీశైలం రిజర్వాయర్ నుండే అన్నారు. కాబట్టి కృష్ణానదీ యాజమాన్యం బోర్డును కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## 13న జీవో ప్రతుల దహనం

అనంతపురం (ప్రజాపాలన) : ఆస్తి విలువ ఆధారంగా పన్నులను పెంచి ప్రజలపై భారాలు మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలు 196,197,198లను ఈ నెల 13న బోగి మంటల్లో వేసి దహనం చేయనున్నట్లు అనంత నగర పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ అబ్దుల్ రసూల్, జిల్లా నాయకులు నాగేంద్రకుమార్, రామక్రిష్ణ, చంద్రశేఖర్‌లు తెలిపారు. శనివారం స్థానిక జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆస్తి విలువ ఆధారంగా పన్నులు పెంపుదల చేసే మున్సిపల్ చట్ట సవరణలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. నగర పౌరసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన వివిధ ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించామన్నారు. మధ్య తరగతి ఉద్యోగులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ నాయకులు, వాణిజ్య, వ్యాపార సంఘాల నాయకులు, ఇతర రంగాల ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారని తెలిపారు. సమావేశంలో చర్చించి పోరాట ఉద్యమ కార్యాచరణను మీడియా ద్వారా తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఒక వైపు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పన్నులు పెంపుదల విషయంలో మాత్రం ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. ఎన్నికైన మున్సిపల్ కౌన్సిల్ లేని సమయంలో అధికారులు తీర్మానాలు చేయించి ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను పెంపుదల చేయడం దుర్మార్గం అన్నారు.

## తణుకు వైసిపి సమావేశంలో ఇద్దరు మహిళలు మృతి



**తణుకు జనవరి 9 (ప్రజాపాలన) :** పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గంలో నిర్వహించిన వైసిపి సమావేశంలో చోటుచేసుకున్న అపశ్రుతిలో ఇద్దరు మహిళలు మృత్యువాత పడ్డారు. వివరాల్లోకి వెళితే.. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మండలంలోని రేలంగి గ్రామంలో జరగాల్సిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం వాయిదా పడింది. పట్టాల పంపిణీ కోసం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కారుమూరి వెంకట నాగేశ్వరరావు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం జరుగుతున్న సమయంలో మహిళలు కూర్చున్న చోట ప్రమాదవశాత్తూ కొబ్బరిచెట్టు కూలి పడింది. ఈ ఘటనలో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం తణుకు ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో కాసాని దుర్గా భవాని (30), శాంతకుమారి (35) అనే ఇద్దరు మహిళలు చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో ఆరుగురు చికిత్స పొందుతున్నారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, ఫూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


# వెనక్కి తీసుకోకపోతే ప్రతిఘటనే



**విశాఖపట్నం (ప్రజాపాలన) :** ప్రజా వ్యతిరేక సాగుచట్టాల్నీ, ప్రగతి నిరోధక విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోని పక్షంలో తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోక తప్పదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ మూర్తి కేంద్రాన్ని హెచ్చరించారు. స్థానిక జీవీఎంసీ ఎదురుగా గాంధీ బమ్మ వద్ద అఖిలభారత విద్యా హ క్కు వేదిక ఇచ్చిన దేశ వ్యాప్త ఆందో ళనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ నేతఅత్వంలో శని వారం నిర్వహించిన నిరాహారదీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కార్పొరేట్ దిగ్గజాలైన అదానీ, అంబానీల కోసమే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చిందన్నారు. రైతన్నల పోరాటం చారిత్రాత్మకమనీ, అన్నదాతకు అండగా వుండాల్సిన ప్రభుత్వమే వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాల్లోకి నెట్టిందన్నారు. ఎపిఎస్ఇసి జిల్లా కన్వీనర్ జీ.మధు మాట్లాడు తూ, జాతీయ విద్యా విధానంలో రాజ్యాంగ మాలిక లక్ష్యాలైన లౌకిక, సామ్యవాద భావనల ఊసేలేద న్నారు. ప్రజాస్వామిక, శాస్త్రీయ విలువలకు తావులేని విద్యావిధా నాన్ని తిరస్కరిస్తున్నామన్నారు. ఆచా ర్య కెపీ సుబ్బారావు మాట్లాడుతూ, నూతన విద్యావిధానం విశ్వవిద్యా లయాల స్వయంప్రతిపత్తిని కాలరా స్తోందన్నారు. రిజర్వేషన్లు, సీనియా రిటీ, విద్యార్హతలకు ప్రాధాన్యత లేని అధికార కేంద్రీకఅత అప్రజాస్వామిక విద్యావిధానాన్ని తీసుకురావాలనే ప్రయత్నాలు విరమించుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు ఎఎస్.నాయుడు మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరుతో కాషాయీకరణ అజెండాను అమలుజేసేందుకే కేంద్రప్రభుత్వం పాఠ్య ప్రణాళికతో పాటు పాఠ్యాంశాల రూపకల్పనకూ పూనుకుంటోందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎ.ధర్మేందర్‌రెడ్డి, ఆర్‌వి.వీరభద్రరావు, పూజారీ సత్యనారాయణ, కెఎస్‌ఎస్ సాయిప్రసాద్, రామకఅష్ణ, ఫణీంద్రకుమార్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 10 జనవరి 2021

# వెక్కిరిస్తున్న వెలితి గిన్నె

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల అభ్యున్నతికి తోడ్పడం లేదు. అధికారంలోకి రాక ముందు ప్రజలకు వెండి గిన్నె చూపించిన వారు అధికారంలోకి వచ్చిన తరువాత పేదల ముందు వెలితి గిన్నెపెట్టారు. జగన్మోహన్ రెడ్డి ఆడిన ఓటు ఆటలో ఓటర్లే పరాజితులు!

వైసీపీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అట్టహాసంగా ప్రారంభించింది. అయితే అమలు చేయ డంలో చతికిల పడింది. దృఢసంకల్పం కొరవడడంతో సంక్షేమం సంక్షోభంలో పడింది. మేడి పండు వంటి నవరత్నాలను ప్రజల ముందు పెట్టి మామిడిపండ్లుగా ఊదరకొడుతున్నారు. ఒక్క పథకం కూడా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఉపయోగపడేది కాదు. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యం స్వార్థ రాజకీయమే గానీ పేదల అభ్యున్నతి ఎంతమాత్రం కాదు. బలహీనవర్గాలకు జగన్ ప్రభుత్వం చేసేది గోరంత, చెప్పుకునేది కొండంత! నవరత్నాలను మొదలుపెట్టిన దగ్గరనుంచే వాటి భారం తగ్గించుకోవడానికి సర్కార్ సాకులు వెతుకుతూనే ఉంది. నిధుల కొరత పేరుతో అనేక పథకాలపై నీళ్ళు చల్లుతు న్నారు. లక్షల్లో ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఊరించారు కానీ, ఖాళీల భర్తీకి ఎలాంటి కార్యాచరణ లేదు. నవ్యాంధ్రలో అభివృద్ధి అంతా నిరుద్యోగాభివృద్ధి మాత్రమే అనడంలో అతిశయోక్తి లేదు. అధికారంలోకి రావడానికి వెన్నుదన్నుగా నిలిచిన అన్నివర్గాల వారికి వెన్ను చూపారు.

మానవవనరుల అభివృద్ధిలో విద్య ముఖ్య భూమిక పోషిస్తుంది. ఉదాహరణకు బడుగు బలహీన వర్గాల యువత కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వారికి ఎంతగానో తోడ్పడుతుంది. కానీ, ఆ పథకానికి జగన్ ప్రభుత్వం మంగళం పాడింది. దాంతో దానిపై ఆధార పడిన పేద విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడింది. విద్యపై పెట్టే పెట్టుబడి సమాజ వికాసానికి, శాశ్వత అభివృద్ధికి ఉపయోగ పడుతుంది. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, బీసీ సంక్షేమం, అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం ఇత్యాది పథ కాల ద్వారా అన్నివర్గాల ప్రజలను చంద్రబాబు ప్రభుత్వం ఆదుకున్నది.

2014- 15 నుంచి 2018 -19 వరకు ఏటా 16 లక్షల మంది ఏస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, కాపు, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు రూ. 12,833 కోట్లు ఖర్చు చేసింది. విదేశీ విద్య కోసం 4,528 మంది విద్యార్థులకు రూ. 3,777 కోట్లు ఆర్థిక సాయం అందించింది. ఎన్టీఆర్ విద్యోన్నతి ద్వారా సివిల్స్‌కు సన్నద్ధమయ్యే పేద విద్యార్థులకు రూ. 142 కోట్లు అందజేసింది. 2019లో పేదలకు అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఆకలి, అవసరాలు తీర్చని పథకాలతో ప్రజలను దారుణంగా దగా చేస్తోంది.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తెచ్చిన ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకాన్ని జగన్ సర్కార్ రద్దు చేయడం దారుణం. చంద్రబాబు ప్రభుత్వం ఒక్కో విద్యార్థి విదేశాల్లో చదువుకునేందుకు రూ. 15 లక్షలు ఇచ్చి ప్రోత్సహించింది. ఈ ప్రభుత్వం దానికి మంగళం పాడింది. జగన్ పథకాలు ఎంత వంచనాత్మకమైనవో. అన్ని పథకాల ఖర్చు, అమలు తీరు చూస్తే అర్థమవుతుంది. పేదల ఇళ్ల నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో (2018-19లో) రూ. 3,189 కోట్లు ఖర్చు చేస్తే, అదే వైసీపీ మొదటి ఏడాది పాలనలో కేవలం రూ. 963కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. బిసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటి సంక్షేమానికి 2018-19లో చేసిన వ్యయం రూ. 6,149కోట్లు ఉంటే, దాన్ని 2019-20లో రూ. 3,382 కోట్లకు తగ్గించింది వైసీపీ ప్రభుత్వం.

సబ్ ప్లాన్ నిధుల వ్యయంలో ప్రస్తుత ప్రభుత్వం పెద్దఎత్తున కోతలు పెట్టింది. సాంఘిక సంక్షేమ రంగానికి 2019-20 బడ్జెట్ అంచనాలు రూ. 75,465కోట్లు కాగా, రివైజ్డ్ అంచనాలను రూ. 66,047కోట్లకు తగ్గించారు. ఇది మరింతగా కోతపడే అవకాశం లేకపోలేదు. గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను నవరత్నాలలో కలిపేశారు. 2018%--%-19లో ఎస్సీ సబ్‌ప్లాన్‌కు గత ప్రభుత్వం రూ. 9,000 కోట్లు ఖర్చు చేయగా 2019-%--%2020లో జగన్ ప్రభుత్వం రూ. 4,370 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇందులో పింఛన్లు, అమ్మఒడి కింద ఖర్చు మినహాయిస్తే నికరంగా ఖర్చు చేసింది రూ. 3,373 కోట్లు మాత్రమే. బీసీ సబ్‌ప్లాన్‌కు రూ. 15,800 కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు. ఇందులో పింఛన్లు, అమ్మఒడి కింద ఇచ్చిన ఖర్చు తీసేస్తే బీసీలకు నికరంగా ఖర్చు చేసింది రూ. 2,200 కోట్లు మాత్రమే. గత ప్రభుత్వం పింఛన్లతో సంబంధం లేకుండా బీసీ సబ్‌ప్లాన్‌కు రూ. 10,000 కోట్లు ఖర్చు చేసింది. అంకెల గారడీలతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను జగన్ సర్కార్ దగా చేస్తోంది.

అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతు భరోసాలో కలిపినట్లుగానే, అమ్మఒడిలో మరి కొన్ని పథకాలను కలిపేశారు. పసుపు-కుంకుమ, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, పండుగ కానుకలు, పెళ్ళికానుకలు, విదేశీ విద్య, చంద్రన్న బీమా తదితర పథకాలను, ఆదరణ పథకాన్ని రద్దు చేశారు. కళాకారుల పింఛన్లు, డప్పు ఆర్టిస్టుల పింఛన్లు, ఎయిడ్స్ రోగుల పింఛన్లను కూడా తొలగించారు. అన్నివర్గాలకు ఇచ్చే పెన్షన్లు, అమ్మఒడి తదితర పథకాల నిధులను బిసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటి సంక్షేమంలో చూపించి దగా చేస్తున్నారు. ఉమ్మడి పథకాల్లోని నిధులనే భాగాలుగా విడదీసి సంక్షేమం వద్దులో చూపుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలనే కాకుండా కాపులు, బ్రాహ్మణులు ఇతరవర్గాల ప్రజలను కూడా దారుణంగా మోసం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను సైతం రాష్ట్ర పథకాల్లో కలిపేశారు.

పాత వాటికి ముందు వైఎస్సార్ పేరు చేర్చి కొత్త పథకాలుగా నమ్మిస్తున్నారు. బలహీనవర్గాల నుంచి ప్రత్యేకంగా ఎస్సీల నుంచి, అసైన్డ్ భూములను లాక్కున్నారు. గత ప్రభుత్వం కన్నా అత్యధిక నిధులు వ్యయం చేసి పేదలకు మంచి చేయాల్సింది పోయి, చంద్రబాబు ప్రభుత్వం ఖర్చు చేసిన నిధుల వినియోగంలో మూడింట 2వంతులు కూడా ఖర్చుచేయలేక పోయారు. దాదాపు రూ. 6వేల కోట్ల నరేగా నిధులు వాడుకోలేక పోవడం వల్ల పేదలు ఆ మేర పనులు కోల్పోయారు. ఆహార వస్తువుల ధరలు ఆకాశంలో విహరిస్తున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారింది. రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. తుఫానులు, వరదలు, అధిక వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని మాటల్లో, పత్రికా ప్రకటనల్లో తప్ప చేతల్లో ఆదుకున్నది లేదు.

మానవాభివృద్ధి సూచికల్లో ఇప్పటికే మనరాష్ట్రం 27వ స్థానంలో ఉంది. తలసరి ఆదాయం ప్రభావం జిఎస్‌డిపిపై గణనీయంగా ఉంటుంది. 2018-19లో అంతకు ముందు సంవత్సరాల్లో ఉన్న రెండంకెల వృద్ధిరేటు 2019-20లో ఒక అంకెకు పడిపోయింది. కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ద్రవ్యోల్బణం 6.5 శాతం వల్ల బలహీనవర్గాల కొనుగోలు శక్తి క్షీణించింది, పొదుపు శక్తి పతనమైంది. ఫలితంగా పేదరికం పెరిగిందిబీ దీని ప్రభావం రాబోయే తరాలపై పడనుంది.

కొద్దిమంది చేతుల్లోనే సంపద అంతా కేంద్రీకృతం కావడం వల్ల ధనిక పేద తారతమ్యాలు పెరగడంతోపాటుగా, అందరికీ సమాన అవకాశాలు మృగ్యమవుతాయి. ఈ పరిస్థితి సమాజంలో అశాంతికి దారితీస్తుంది. ఎన్నికల ముందు వివిధ వర్గాల ప్రజలకు బేషరతు హామీలు, పథకాలు ప్రకటించి అధికారంలోకి వచ్చాక అనేక నిబంధనలు విధించి వీలయినంత మేర లబ్ధిదారుల సంఖ్యను కుదించి ఆ మేరకు ఖర్చు తగ్గించుకున్నారు. ప్రతి పథకం అరకొరగా అమలవుతోందే తప్ప ఏ పథకం కడుపు నింపేది కాదు, అవసరం తీర్చేది కాదు. ప్రజలకు వెండిగిన్నె చూపించి అధికారంలోకి వచ్చాక ప్రజల ముందు వెలితి గిన్నె పెట్టారు. అధికారం కోసం జగన్మోహన్ ఆడిన ఓటు ఆటలో ఓడింది ఓటేసిన ప్రజలేనని చెప్పాలి.

# మహిళల విద్యకు ఎన్ఇపి పెనుముప్పు

మన దేశంలో స్త్రీ, పురుషుల మధ్య అక్షరాస్యతలో 13 శాతం అంతరం ఉంది. గ్రామీణ మహిళల అక్షరాస్యత 57 శాతం, పురుషుల అక్షరాస్యత 77 శాతం. పైగా నిరక్షరాస్యులైన జనాభాలో 57 శాతం మహిళలే. ఉన్నత విద్యలో మహిళల నమోదు 40.6 శాతం మాత్రమే. పాఠశాల దశలో చేరని వారిలో 70 శాతం బాలికలు. 27 శాతం మంది బాలికలకు 18 ఏళ్లకు ముందే వివాహాలు జరుగుతున్నాయి. ప్రపంచ మహిళలతో పోల్చితే భారత మహిళలు 25 శాతం తక్కువ వేతనం పొందుతున్నారు. ఐఎల్ఓ 2017 నివేదిక ప్రకారం కార్మికుల్లో మహిళా భాగస్వామ్యం 27 శాతం ఉంది. తయారీ రంగంలో స్త్రీపురుష వేతన వ్యత్యాసం ఎక్కువ. బ్యాంకింగ్, ఐ.టి రంగంలో మహిళలు 1 నుండి 3 సంవత్సరాలు మాత్రమే ఉంటున్నారు. పదేళ్ల కన్నా ఎక్కువ ఉన్న వారు కేవలం 2.7 శాతం. ఇంజనీరింగ్, మెడిసిన్ విభాగాలలో కొంత మెరుగైనా ఐఐటి, పరిశోధన మరియు అభివృద్ధిలో నామమాత్రమే. లింగ ఆధారిత పక్షపాతం దేశ అభివృద్ధి, పురోగతిపై ప్రభావం చూపుతుంది. సమాజ పురోగతిని మహిళలు సాధించిన పురోగతి ద్వారా కొలవాలని డా॥బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. సామాజిక వివక్షతోపాటు పాఠశాలల మౌలిక సదుపాయాలు, ఆర్థిక వెనుకబాటుతనం, రుతు సమస్యలు, సంప్రదాయాలు, ఆచారాలు మహిళల విద్యను ఆటంకపరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) పరిస్థితిని మెరుగుపర్చకపోగా మరింత దిగజారుస్తున్నది.

జాతీయ విద్యా విధానం మహిళల గుర్తింపునే నిరాకరించింది. మహిళగా కాక...సాంఘిక, ఆర్థిక, వెనుకబడిన తరగతులలో ఒక తరగతిగా గుర్తించింది. ఎన్ఇపి నివేదిక పొడుగునా భారతీయ విలువలు, గొప్ప విభిన్న సాంప్రదాయాలు, శాశ్వతమైన భారతీయ జ్ఞానం వంటి ప్రస్తావన ఉంది. ప్రాచీన భారతీయ విద్యా వ్యవస్థ, సంప్రదాయాలు మహిళలకు, కింది కులాలకు విద్యను నిరాకరించాయి కదా. ఎన్ఇపి కూడా దీనినే బలపరుస్తున్నది. ప్రాచీన విద్యా వ్యవస్థ తయారు చేసిన చాలా మంది పండితుల గురించి ప్రస్తావించిన ఎన్ఇపి చార్వాకులు, గౌతముని ప్రస్తావించలేదు. అంటే హేతువాదం, ప్రశ్నించే తత్వాలను లేకుండా చేయడమే ఎన్ఇపి లక్ష్యం. ఎన్ఇపి లో ప్రస్తావించిన



వారంతా ఆరవ శతాబ్దానికి చెందిన వారే. తర్వాత 21వ శతాబ్దం గురించి మాత్రమే ప్రస్తావిస్తుంది. అంటే ఆ మధ్యలో థాట్ అండ్ ఇంటరాక్షన్ లేవా? ఆధునిక కాలంలో కుల వ్యతిరేక భక్తి ఉద్యమాల గురించి గానీ, 19వ శతాబ్దపు సంస్కరణ ఉద్యమాల ప్రస్తావనే లేదు. మరీ ముఖ్యంగా సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ గురించి లేదు. ఎన్ఇపి వేదాలను, ఉపనిషత్తులను ప్రస్తావించిందే కాని బౌద్ధ మతం, చార్వాకులను పట్టించుకోలేదు. కాలం చెల్లిన, ఆచారిత్రికమైన, పౌరాణిక (మైథిలాజికల్) విలువలతో 21వ శతాబ్దం లోకి వెళ్లాలని చెబుతున్నది. ఇది మహిళలను అణగదొక్కి, వర్ణ వ్యవస్థను పునరుద్ధరించడమే.

భారత రాజ్యాంగం స్త్రీ, పురుషులకు సమాన హక్కులు, అవకాశాలు ఇచ్చింది. కానీ ఎన్ఇపి ప్రాథమిక బాధ్యతల గురించి చెప్పింది తప్ప, ప్రాథమిక హక్కుల గురించి చెప్పలేదు. ఎన్ఇపి రాజ్యాంగ లక్ష్యాలను రాజ్యాంగ విలువలుగా దిగజార్చింది. సేవ, అహింస, నిష్కామ కర్మ, పరోపకారం, పెద్దల పట్ల గౌరవం వంటి 29 విలువలను ప్రస్తావించి, వాటిలో రాజ్యాంగ లక్ష్యాలను కూడా చేర్చారు. వ్యవస్థకు అణిగిమణిగి ఉండే చైతన్యాన్ని పెంచడమే దీని లక్ష్యం. నిజానికి ఇవి రాజ్యాంగం విలువలు కాదు. ఆర్ఎస్ఎస్ నడిపే 'విశ్వభారతి స్కూల్' ఫోల్డర్ లోనివి కదా!

ఎన్ఇపి నిష్కామ కర్మను ఒక గొప్ప విలువగా చెప్పింది. ఇది వర్ణాశ్రమ ధర్మాన్ని పాటించడమే కదా! విద్య... విమర్శనాత్మక ఆలోచన మరియు సమస్య పరిష్కారం కోసమని గాక... సామాజిక, నైతిక, భావోద్వేగ సామర్థ్యాలు, వైఖరులను పెంపొందించేదిగా మారుస్తున్నది. ఇవి పాఠ్యాంశాల్లో భాగంగా ఉండవచ్చా? ఉంటే రాజ్యం ప్రతిపాదించిన, విధానాలు నిర్దేశించిన నైతిక సూత్రాల పర్యావసానాలు ఎలా ఉంటాయి? ఇది నిరంకుశ, ఏకశిల, మెజార్టీ నిర్మాణాలకు దారితీయదా? ఇది మహిళల హక్కులను హరిస్తుంది.

ఎన్ఇపి ప్రతిపాదించిన వృత్తి విద్య వివిధ తరగతుల్లో బాలికలు, కింద వర్ణాల విద్యార్థులు డ్రాపౌట్ కావడాన్ని చట్టబద్ధం చేస్తుంది. ఇంకా ప్రమాదకరమైన విషయమేమిటంటే ఇది శ్రమ గౌరవాన్ని పూర్వపక్షం చేసి, దాని స్థానంలో కులవృత్తులను కూర్చోబెడుతుంది. జ్ఞానం ఉన్నత వర్గాలకు, నైపుణ్యం అణగారి వర్గాలకు, నియత విద్య ఉన్నత వర్గాలకు, అనియత విద్య అణగారిన వర్గాలకు పరిమితమవుతుంది. వివక్షకు గురయ్యే తరగతుల హక్కులను హరిస్తుంది. ఇది వర్ణాశ్రమ ధర్మాన్ని, కులాల అంతరాలను స్థిరీకరిస్తుంది. ఆర్ఎస్ఎస్ ప్రవచిత సిద్ధాంతమిది. లింగ వ్యత్యాసాన్ని తగ్గిస్తామని ఎన్ఇపి చెప్తోంది. 2030 నాటికి పాఠశాల విద్యలో వంద శాతం ఆడపిల్లలను నమోదు చేయాలని చెబుతూ అందుకు నియత, అనియత విద్యలను సిఫారసు చేసింది. అంటే భౌతికంగా బడికి వెళ్లలేని వారి కోసం ఓపెన్ స్కూళ్లు, దూరవిద్యలను కొనసాగించాలని చెప్పింది. పేద వర్గాలు, పని చేయకపోతే గడవని దళిత, బహుజన, ఆదివాసీ ఆడపిల్లలే కదా భౌతికంగా బడికి వెళ్లలేనివాళ్లు.

భారతదేశంలో మహిళా వివక్ష, కుల వివక్ష ఇంకా కొనసాగుతున్నాయి. ఇవి మరింత తీవ్రంగా కొనసాగాలనే దురుద్దేశ్యం ఆర్ఎస్ఎస్ ది. ఆ సంస్థ అరకొర జ్ఞానం, సంకుచిత సూత్రాలు, వారసత్వం లోని చిన్నపాటి ముక్కను తీసుకొని రూపొందించిన ఈ విద్యా విధానం మహిళలను, పేదలను వివక్షకు గురిచేసి విద్యను ప్రైవేట్ మార్కెట్‌కు అప్పగిస్తుంది. విద్యలో మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలు, మౌలిక వసతులు, రవాణా, ఆర్థిక సహాయం, నిధులు వంటి విషయాలపై ఎన్ఇపి మాట్లాడలేదు. కుమార్తెల విద్య కన్నా కుమారుల విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం, తోబుట్టువుల సంరక్షణ బాధ్యత, ముందస్తు వివాహాలు, చదువు ఖర్చు మొదలైన సమస్యలపై ఎటువంటి ప్రతిపాదనలు చేయలేదు.

బాలికల రుతు పరిశుభ్రత, నిర్వహణ వంటి ప్రత్యేక అవసరాలను గుర్తించలేదు. నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగానే దీన్ని చూసింది. శానిటరీ ప్యాడ్ల సరఫరా, విశ్రాంతికి ప్రైవేట్ స్థలం, రుతుస్రావం గురించిన సమాచారం, పరిశుభ్రత, బోధనేతర సిబ్బంది, మొదలైన వాటిపై ఎటువంటి ప్రతిపాదన లేదు.

లైంగిక హింస తగ్గడానికి పాఠ్యాంశాల రూపకల్పనలో బాలురు, బాలికలు సమానమన్న భావం కలగడానికి సమగ్ర యుక్త వయస్సు విద్యా కార్యక్రమం ఇందులో ఏదీ లేదు. జస్టిస్ వర్మ పాఠ్యాంశాలలో బాలికల జ్ఞానం, సామర్థ్యం పెరిగే అంశాలను పెట్టాలన్న సిఫార్సులను పట్టించుకోలేదు.

ఎన్ఇపి ప్రతిపాదించిన స్కూల్ కాంప్లెక్స్ వల్ల పిల్లలకు పాఠశాల అందుబాటు తగ్గి, డ్రాపౌట్ పెరిగే అవకాశం ఉంది. ఉపాధ్యాయ నియామక అర్హతలు, నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బిఇడి టీచింగ్ యూనివర్సిటీల్లోనే చేయాలన్న నిబంధన...మహిళలు, కింది కులాల నుండి ఉపాధ్యాయులు అయ్యే అవకాశం దెబ్బతీస్తుంది.

ఎన్ఇపిలో 50 సార్లు ఆన్‌లైన్ అనే పదాన్ని, 30 సార్లు డిజిటల్ విద్య అనే పదాన్ని ప్రస్తావించింది. 40 శాతం పాఠశాలలకు విద్యుత్, 73 శాతం ఇంటర్‌నెట్ సదుపాయం లేని పరిస్థితుల్లో బాలికల డ్రాపౌట్‌కు ఇది దోహదం చేస్తుంది.

బాలికల విద్య...సామాజిక న్యాయం కోసం మాత్రమే కాదు. సామాజిక పరివర్తనకు అవసరమని కొఠారీ విద్యా విధానం (1968) చెప్పింది. ఈ మేరకు మహిళలలో కొంతమేరకు అక్షరాస్యత పెరిగింది. 1986 నూతన విద్యా విధానం మహిళల సమగ్ర అభివృద్ధికి ప్రధానంగా ప్రాథమిక విద్య అందుబాటు, వయోజన విద్యను ప్రతిపాదించింది. 2020 జాతీయ విద్యా విధానం లింగ వ్యత్యాసాన్ని తగ్గించడానికి లింగ చేరిక నిధిని ఏర్పాటు చేసి మహిళలను వృత్తి, సాంకేతిక విద్యలకు పరిమితం చేస్తున్నది. మహిళల గుర్తింపును సాంఘిక ఆర్థిక వెనుకబడిన తరగతుల గుర్తింపుగా మార్చివేసింది. మొత్తంమీద మహిళల విద్యకు ఎన్ఇపి పెనుముప్పుగా పరిణమిస్తుందనడంలో సందేహం లేదు.

# సాహిత్య ప్రపంచంలో ఉప్పెన 'మద్దూరి నగేష్ బాబు'



మీరెప్పుడైనా ఉప్పెననూ చూసారా.ఒకవేళ చూస్తే తట్టుకోగలరా !అదిగో అలాంటి ఉప్పెన పేరే ' మద్దూరి నగేష్ బాబు 'తెలుగు సాహిత్యం లో పెను ఉప్పెన సృష్టించిన కవి మద్దూరి నగేష్ బాబు ' కవిత్వాన్ని పల్లెల్లోనుంచి, దళిత తల్లుల ఆవేదనలు నుంచి కవిత్వాన్ని బయటకు తీసుకొచ్చాడు.అప్పటిదాకా సాగిన కవిత్వం వేరు .మద్దూరి నగేష్ బాబు మొదలెట్టిన తర్వాత వచ్చిన కవిత్వం వేరు. ఇతర కవులపై మద్దూరి నగేష్ బాబు ముద్ర అంత ఉంది.ఉద్దండ కవులు అనుకున్న వాళ్లేఒక్కసారి వాళ్ళ కవిత్వాన్ని తొంగి చూసుకున్నారు.కవిత్వాన్ని సరైన మార్గంలో పెట్టినవాడు.ముఖ్యంగా ఎవరి కవిత్వాన్ని వాళ్లు సరిచేసుకుని.దళిత కవిత్వం - దళితేతర కవిత్వం స్పష్టంగామద్దూరి నగేష్ బాబు కవిత్వం రాసినాక భయటపడింది. తెలుగు సాహిత్యంలో రెండవ రాకడ ప్రారభం మద్దూరి నగేష్ బాబుతోనే.పదునైన దళిత పదాలతో, దళిత యాసతో పల్లెబతుకులను చిత్రికపట్టి చూపెట్టాడు మద్దూరి.ప్రపంచాన్ని అణుబాంబు ఎంత వినాశనం చేసిందో. తెలుగు సాహిత్యంలో 'మద్దూరి నగేష్ బాబు 'కవిత్వం దళిత బతుకులను ప్రపంచానికి చూపెట్టింది. యే కవిత రాసిన అది తన బతుకులోనుంచే రాసాడు.కవిత్వం - జీవితం రెండు ఒకేలా బతికిన కవి.

మాటైనా - కవితైనా ఒక ప్రవాహంలా దూసుకెళ్తుంది.మద్దూరి నగేష్ బాబు బతికినంత కాలం తోటి కవులు చాలా మంది ' కవిత్వాన్ని రాయకుండా కలాలు పక్కనెట్టారు.కొంత మంది ఎప్పుడు 'చస్తాంరా వీడు 'అనుకున్నారు.రచ్చబండ , వెలివాడ ,మీరెవ్వూట్లూ,నరలోక ప్రార్థన, గోదావరి , లోయ , పుట్ట ,కవిత్వాలు తెలుగు సాహిత్యాన్ని కొంత కాలం నిద్రలేకుండా చేసింది. అలేక్సీ హెలి ' రూట్స్ ' ( ఎడుతరాలు )నవల చదివి చాలా మంది నిద్రపోలేదు.అలాగే మద్దూరి నగేష్ బాబు కవితా సంపుటాలు చదివితే అంతకంటే ఎక్కువ రేట్లుదళితుల బతుకుల గురించి ఆలిచించ కుండా ఉండలేరు.ఇతర కవులతో కొంత సంకర కవిత్వం అని కాస్త సిగ్గుపడదం ,ఊరు - వాడ లాంటిసంకర కవిత్వం తీసుకొచ్చారు.అందుకే మద్దూరి నగేష్ బాబు కవితా సంపుటాలుఇప్పుడు ఒకటి కూడా లేదు. కొత్తగా ప్రచురిస్తే తప్పా !కవి ప్రభావం తప్పకుండా ప్రపంచంపై పడినట్టేఈ కవి ప్రభావం ప్రపంచంలో తోటి కవులపై పడింది.ఎంత కాలం బతికాం కాకుండా. బతికినంత కాలంకొలిమి నిప్పులపై కాలినట్టు కాలిపోయాడు.కవిత్వం జీవితమైంది , జీవితమే కవిత్వంలా బతికాడు.' అతను బతికింది కొంతకాలమైన బలమైన ముద్ర తెలుగు సాహిత్యంలో ఉంది.అందుకే కవిత్వంలో మద్దూరి నగేష్ బాబుతో రెండవ రాకడ మొదలైంది అంటారు. ఏదిఏమైనాతెలుగు సాహిత్యంలో పెను ఉప్పెన ' మద్దూరి నగేష్ బాబు'.

**(జనవరి 10 'మహాకవి మద్దూరి నగష్ బాబు' 16 వ వర్ధంతి )**

**తంగిరాల సోని**

**96 766 09 234**

# పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం





**వేటపాలెం, ప్రజాపాలన:** జనవరి 17న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన సదస్సును మండల కాంప్లెక్స్ లోని ఐసిడిఎస్ సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి మాట్లాడుతూ చిన్నారులకు పోలియో చుక్కలు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ పోలియో చుక్కలు వలన చిన్నారులకు అస్వస్థత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాక్సిన్ నిర్దేశించిన విధంగా శీతల పరిస్థితులలో ఉంచాలని లేనిపక్షంలో చిన్నారులకు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పోలియో చాలా వరకు రూపుమాపబడినదన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి విగ్రహావిష్కరణ



**చేబ్రోలు, ప్రజాపాలన :** మండల పరిధిలోని సెలపాడు గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామస్తుల సహకారం తో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహావిష్కరణ శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి గ్రామ అధ్యక్షులు ఉయ్యూరు బాల చంద్రయ్య పాల్గొని సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరి పాఠశాలలో నా చేతుల మీదగా విగ్రహావిష్కరణ దొరకటం నేను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ప్రతిరోజు సరస్వతీ పూజ చేసి చక్కగా చదువుకొని మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.పి.ఎస్. వి. ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శి వై. శివరామకృష్ణ ప్రసాద్ గ్రామ పెద్దలు వేణుగోపాల్ రావు, కారంకి.శ్రీనివాస్ రావు దంపతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాతి సంబరాలలో కోడి పందేలకి కళ్లెం వేసేనా.?



**జగ్గయ్యపేట –(ప్రజాపాలన) :** జగ్గయ్యపేట నియోజక వర్గ పరిధిలో ఇప్పటికే గుట్టు చప్పుడు కాకుండా కోడీ పంథ్యాలు పోలీస్ ల కళ్ళు కప్పి ప్రతి రోజు ఆడుతున్నట్లుగా ప్రజల నుండి వినికిడి.సంక్రాంతి వస్తే పోలీస్ లు సైతం కుటుంబ సమ్మేతంగా పండగలు చేసుకోవటానికి ఊర్లకి వెళ్ళుతుండేవారు.ప్రతి సంవత్సరం కోడీ పంథ్యాలకు చట్టపరమైన అనుమతులు లేకపోయినప్పటికి స్థానిక నాయకులు,అధికారుల కన్నుసనలలో బహిరంగంగా కోడ్ల కు కత్తి కట్టి బరులు గీసి డబ్బులను పెట్టి కోట్ల రూపాయల పంథ్యాలను ప్రతి యేటా నిర్వహించటం జరుగుతుంది.మరి ఈ సంవత్సరం పక్షులకు కోడ్లకు బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందుతున్న తరుణంలో కోడి పంథ్యాలపై ప్రభుత్వం నిషేదాయజ్ఞలు ఉన్నట్లుగా సమాచారం తెలుస్తుంది.ఇప్పటికే మన రాష్ట్రానికి కోడీ పంథ్యాల బెట్టింగ్ కోసం కోట్ల రూపాయలు డబ్బులు తెలంగాణా రాష్ట్రం నుండి వివిధ వాహనాల నుండి సరిహద్దు చెక్ పోస్టులను దాటుతూ రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నట్లుగా పలువురు భావిస్తున్నారు.కోడికి కత్తులు కట్టి,జీవహింసకి పాల్పడే వారిని మరియు వాటిపై కోట్ల రూపాయల బెట్టింగ్ లు పెట్టి ఆడే కోడి పంథ్యాల నిర్వాహకులపై కోడి పంథ్యాలను ఆడకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,అనుమనితులుగా ఉన్న వారిని ముందుగానే అదుపులోకి తీసుకోవాలని,లేనియెడల జంతువు,పర్యావరణ ప్రేమికులు అడ్డుకుంటారని సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు తెలియజేసారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం



**బాపట్ల, ప్రజాపాలన :** కర్లపాలెంలో అయ్యప్ప స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని అనంతరం స్వామి వారి అన్న సంతర్పణ కార్యక్రమం లో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ మరియు కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయాలకు పూర్తి భద్రత కల్పిస్తాం

### డీఎస్పీ విజయ్ భాస్కర్ రావు



**నరసరావుపేట, ప్రజాపాలన :** ప్రస్తుతం రాష్ట్రంలో ప్రార్ధన ఆలయాలపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడులకు పాల్పడుతున నేపధ్యం లో మండల ,పట్టణ పరిధిలోని ఆలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను ఏర్పాటు చేస్తున్నామని డి.యెస్.పి విజయ్ భాస్కర్ రావు తెలిపారు.శనివారం మండల పరిధిలోని కోటప్పకొండ వద్ద రురల్ పోలీస్ అధికారులతో డి.యెస్.పి ఆలయం వద్ద చేపట్టిన భద్రత చర్యలను పరిశీలించారు. ఆలయం వద్ద ఇంకా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అనుమానంగా ఎవరు కనిపించిన పోలీస్ శాఖ వారికి తక్షణమే సమాచారం అందించాలని కోరారు.అలాగే పట్టణ పరిధిలోని మసీదు,చర్చ్,ఆలయాల వద్ద రాత్రి పూట భద్రత ఏర్పాటు చేస్తామని అలాగే ఒకరి మనోభావాలు కించపరిచే విధంగా వారి దేవతలు ,ఆలయాల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.అలాగే పూర్తి సమాచారం లేకుండా అరకొర సమాచారం తో జరిగిన విషయం పూర్తిగా తెలుసుకోకుండా వార్తలు పెట్టిన,సోషల్ మీడియా లో పెట్టిన అటువంటి వ్యక్తుల పై కూడా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. డీఎస్పీతో గ్రామీణ సి.ఐ అచ్చయ్య, యెస్.ఐ రోశయ్య బాలకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ కెమికల్ వ్యర్థాలను పారబోస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**జయంతిపురం –(ప్రజాపాలన):** జగ్గయ్యపేట సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు సామాజిక మాధ్యమాల నుండి జగ్గయ్యపేట ప్రాంతంలో కెమికల్ వ్యర్థాలు బహిరంగంగా గుర్తు తెలవని వ్యక్తులెవ్వరో పారపోస్తున్నారు.దీని వల్ల మూగజీవాలు,పశుపక్షాదులు, పచ్చటి చెట్లు సైతం చచ్చి పోతున్నాయి. దీనితో పాటు పంట కాల్వలో సైతం కెమికల్ వ్యర్థాలను వదులుతున్నారనే చేసిన ఫిర్యాదుల మేరకు స్పందించి విజయవాడ నుండి కదలి వచ్చి పొల్యూషన్ అధికారులు ఆరోపించిన ప్రాంతాలను పరిశీలించటం జరిగింది. జయంతిపురం, గోపినేనిపాలెం దారి వెంబండి ప్రాంతాలలో కెమికల్ వ్యర్థాలను పరీక్షించటానికి నమూనాలను సేకరించడం జరిగింది.అనంతరం గతంలో జయంతిపురం గ్రామం వద్ద వానలకు భూమి ఉపరితలం పై పడ్డ రంధ్రాలు,వాటిని పూడ్చిన తీరును కూడా అధికారులు పరిశీలించటం జరిగింది.

అనంతరం చిల్లకల్లు పోలీస్ స్టేషన్లో పొల్యూషన్ కంట్రోల్ శాఖ అధికా రులు బహిరంగంగా జగ్గయ్యపేట ప్రాంతంలో కెమికల్ వ్యర్థాలను బహిరంగంగా పోస్తున్నారని,దీని వల్ల మూగజీవాలు,పక్షులు,చెట్లు మరణిస్తున్నట్లుగా గుర్తించామని, కావున దీనికి కారకులైన వారిని పోలీస్ సిబ్బంది తో రాత్రి వేళ్ళ ప్రత్యేకమైన నిఘాను ఏర్పాటు చేసి అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయటం జరిగింది.ఇదే అంశాన్ని ఉన్నతాధికారులకు మరియు స్థానిక అధికారులకు కూడా తెలియపరుస్తామని వారు తెలియజేసారు.ఇదే కాకుండా బహిరంగంగా పారపోస్తున్న, నిభందనలు పాటించకుండా వ్యవహరిస్తున్నట్లుగా ప్రజల నుండి,సామాజిక మాధ్యమాలలో వస్తున్న ఫిర్యాదుల మేరకు పొల్యూషన్ కి కారకులౌతున్నారని దీని వల్ల ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని,పొల్యూషన్ కి కారకులౌతున్న కర్మాగారాలపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని,అవసరమైతే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంత పెద్ద కంపెనీనైన సీజ్ చేయటం జరుగుతుందని జగ్గయ్యపేట ప్రాంతం లోని ప్రతి ఒక్క కెమికల్,సిమెంట్ తదితర కర్మాగారాల యాజమాన్యం వారికి నోటీసులను కూడా అందిస్తున్నామని అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి శాఖ ఏఈ వి.ప్రసాద్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని పశువుల కాపరి మృతి



**కారంపూడి, ప్రజాపాలన :** మండలం పేటసన్నగండ్ల గ్రామ శివారులో మాచర్ల నరసరావుపేట ప్రధాన రహదారిలో రోడ్డుపక్కనే పశువులను మేపుకుంటున్న గుంటూరు జిల్లా కారంపూడి మండలం పేటసన్నిగండ్ల గ్రామానికి చెందిన నెల కుర్తి సీతయ్య (72) నీ గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్ళిపోయింది ముక్కు చెవులు నోటివెంట బ్లడ్ రావడంతో కొన ఊపిరితో ఉన్న అతన్ని వాహన దారులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు కారంపూడి పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు బంధువులు తెలిపారు ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఏకపక్ష ధోరణితో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారు

### ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట –(ప్రజాపాలన) :** ఏకపక్ష ధోరణితో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ( ఎస్ఈసీ) నిమ్మగడ్డ రమేష్కుమార్ వ్యవహరిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను విమర్శించారు. ఆయన జగ్గయ్యపేట పట్టణం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ వైపు కరోనా ఉధృతి కొనసాగుతుంటే గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూలు జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు.రాజకీయ దురుద్దేశంతోనే ఆయన ఇలాంటి వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారని, వ్యక్తిగత ఎజెండాతోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని మండిపడ్డారు. ఇందులో కుట్రకోణం దాగుందని పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని సంప్రదించ కుండా ఎన్నికల షెడ్యూల్ ఇవ్వడమేంటని,వ్యాక్సినేషన్ సమయంలో ఎన్నికలు నిర్వహించడం ఎలా సాధ్యం అని ఆయన ప్రశ్నించారు.ఇలాంటి సమయంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం సరైన నిర్ణయం కాదని, నిమ్మగడ్డ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.


## ప్రకృతి వ్యవసాయంలో వాడే ద్రవ జీవామృతం తయారీ



**చేపల, ప్రజాపాలన:** మండల పరిధిలోని సర్ప గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పెద్దల సహకారంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వాడే ద్రవ జీవామృతం తయారీ విధానాన్ని ఈ విధంగా తయారు చేశారు ఆవు పేడ,ఆవు మూత్రం, బెల్లం,శనగ పిండి, పుట్టవా, తగు మోతాదులో నీళ్లు తీసుకొని బాగా కలియబెట్టి ఆ తర్వాత దానిని పిచికారి చేయాలి ఇలా చేయడం వలన రైతులకు మంచి మేలైన,స్వచ్ఛమైన దిగుబడి వస్తుందని అలాంటి పండ్లను తినడం వలన మనుషులకి ఎటువంటి అనారోగ్యం కలగదని రైతులు పురుగుల మందు బదులు ఇలాంటి ప్రకృతి పరమైన ఎరువులు వాడి రాబోయే తరాలకు అందించి మానవజాతి అభివృద్ధికి తోడ్పడాలని స్థానికులు కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి ఐ. శివరామకృష్ణ ప్రసాద్ శ్రీనివాస రావు, అభిలాష్, ప్రసాద్, వాసవి శ్రీ, భారతి, లక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు కోసమే నిమ్మగడ్డ ఎన్నికల కోడ్ ప్రకటించడం

### నవతరం పార్టీ నరసరావుపేట పార్లమెంట్ ఇంచార్జ్ డా.గోదా రమేష్ కుమార్



**నరసరావుపేట, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణను పక్కనపెట్టి స్వార్థంతో చంద్రబాబు కోసం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎన్నికల కోడ్ ను ప్రకటించారని నవతరం పార్టీ పార్లమెంట్ ఇన్ చార్జ్ డా.గోదా రమేష్ కుమార్ అన్నారు. శనివారం నరసరావుపేటలోని తమ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ స్ట్రెయిన్ కరోనా విజృంభిస్తున్న క్రమంలో ప్రజల ఆరోగ్యాన్ని పట్టచుకోకుండా తనస్వలాభం కోసం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రభుత్వంతో సంబంధం లేకుండా నిర్ణయం తీసుకున్నారని గతంలో గుర్తింపు ఉన్న పార్టీలకు కనీసం ఆహ్వానం లేకుండా అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తే తమపార్టీ అధినేత రావు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కార్యాలయం ఎదుట నిరసన దీక్షకు పిలుపుచ్చామని నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఒంటెద్దు పోకడ వలన ప్రజలంతాఅయోమయంలో ఉన్నారని తాను రిటైర్డ్ అయ్యేలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి మొండిపట్టుపట్ట డం విడ్డూరంగా ఉందని స్థానిక ఎన్నికలు నిర్వహించడం వలన ప్రజలకు ఆరోగ్య సమస్యలు సంభవిస్తే నిమ్మగడ్డ రమేష్ కుమార్ బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించారు.

## ఎస్ఈసీ ఏకపక్ష నిర్ణయం సరికాదు - బొప్పరాజు వెంకటేశ్వర్లు

### వ్యాక్సిన్ పంపిణీ జరిగాక ఎన్నికలు నిర్వహిస్తే మంచిది



**విజయవాడ, ప్రజాపాలన :** రాష్ట్ర ఎన్నికల కమిషనర్(ఎస్ఈసీ) నిమ్మగడ్డ రమేష్కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికల విషయంలో ఏకపక్షంగా వ్యవహరించారని ఏపీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. కరోనా ఉధృతి కొనసాగుతున్న వేళ నిమ్మగడ్డ గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ జారీ చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనలేమని, ఎస్ఈసీకి ఉద్యోగుల ప్రాణాలు ఎస్ఈసీకి పట్టవా? అని ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...వ్యాక్సినేషన్ పంపిణీ సందర్భంగా ఎన్నికలు నిర్వహించడం సరికాదన్నారు. నిమ్మగడ్డ పునరాలోచించి తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ " నిమ్మగడ్డ దుర్మార్గంగా నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనేందుకు సిద్ధంగా లేమని ఉద్యోగులు చెప్తున్నారు. మరోవైపు కోవిడ్ సెకండ్ వేవ్ ముప్పు పొంచి ఉంది. వ్యాక్సినేషన్కు సిద్ధమవుతున్న తరుణంలో నిమ్మగడ్డ నిర్ణయం సరికాదు" అన్నారు. ఎంపీ గొడ్డేటి మాధవి మాట్లాడుతూ " ఎస్ఈసీ నిమ్మగడ్డ ఏకపక్ష నిర్ణయం సరికాదు. చంద్రబాబు చెప్పిందే నిమ్మగడ్డ చేస్తున్నారు. ఎస్ఈసీ నిర్ణయంతో ప్రజలు, ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు" అన్నారు. పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ "కరోనా బారిన పడి 109 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో పోలీసులు చాలా ఒత్తిడికి గురవుతున్నారు. వ్యాక్సిన్ పంపిణీ జరిగాక ఎన్నికలు నిర్వహిస్తే మంచిది" అని అన్నారు.

# అణుకుంపటిలో రగులుతోంది

**కడప, జనవరి 9, (ప్రజాపాలన) :** కడప జిల్లాలో అణుకుంపటి రగులుతోంది. ఇప్పటికే ప్రారంభమైన తుమ్మలపల్లె యురేనియం ప్రాజెక్టుతో అనేక అనర్ధాలు వెలుగులోకి రాగా, రెండో ప్లాంటు కోసం ప్రజాభిప్రాయ సేకరణ తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. ఇది వరకే ఇచ్చిన హామీలు తుంగలొకి తొక్కిందంటూ యుసిఐఎల్ యాజమాన్యం తీరుపై రగిలిపోతున్న జనాలకు ముందస్తుగా ప్రలోభాల పర్వానికి తెరలేపినట్లు తెలుస్తోంది. మూడేళ్లుగా ముందుకు పడని అడుగు ఈ సారి ఎలాగైనా పదుతుందన్న ధీమాతో యుసిఐఎల్ ముందుకు వెళుతుంటే ప్రజా సంఘాలు మాత్రం అడ్డుకుని తీరాతామని తెగేసి చెబుతుండటం ఉత్కంఠను రేపుతోంది. కడప జిల్లా వేముల మండలం తుమ్మలపల్లె వద్ద ఏర్పాటు చేయనున్న యురేనియం రెండో ప్లాంటు వద్దంటూ జిల్లా వాసులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. తుమ్మలపల్లెలో తొలి యురేనియం శుద్ధి కర్మాగారం పనులు 2008లో ప్రారంభమై దాదాపు నాలుగేళ్లకు పూర్తయ్యాయి. అనేక అవంతరాలు అదిగమించి 2011 ఏప్రిల్ 20న ప్రారంభించారు. ఆ తర్వాత ప్రాజెక్టులో యురేనియం ఉత్పత్తి అయ్యేందుకు 10నెలలు పట్టింది. శుద్ధిచేయగా మిగిలిన వ్యర్థాలను 2008 నుంచి టెయిలింగ్‌పాండ్‌లోకి పంపుతున్నారు. టెయి లింగ్‌పాండ్‌కు వచ్చిన వ్యర్థాల్లో తేరిన నీరు మరొక సంపులోకి ప్రవహిస్తుంది. ఆ నీటిని మళ్లీ శుద్ధికర్మాగారానికి మోటార్ ద్వారా ఎత్తిపోస్తారు. కానీ ఎత్తిపోసే స్థాయిలో ఇక్కడ నీరు లేకపోయినా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అధికారులు మాత్రం అలాగే ప్లాంటు రన్ చేస్తున్నారు. భూమిలోకి నీరు ఇంకడం వల్ల యురేనియం శుద్ధి కర్మాగారం ఈ ప్రాంతానికి శాపంలా మారింది. తుమ్మలపల్లె యురేనియం ప్లాంటు ప్రభావం సమీప గ్రామాల్లో అనతి కాలంలోనే వెలుగులొకి వచ్చింది. యురేనియం వ్యర్థాలు భూగర్భంలోకి ఇంకిపోతున్నాయి. ఫలితంగా యురేనియం చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భజలాలు కలుషితమవుతున్నాయి. ప్రజలు చర్మవ్యాధుల బారినపడి ఇబ్బందులుపడుతున్నారు. శరీరం అలసటతో ఉంటోందని, ఎప్పుడూ హుషారుగా లేకుండా పోతోందని వాపోతున్నారు. యురేనియం టెయిల్ పాండ్ సమీపంలోని ఈ గ్రామం ఉండటంతో గ్రామంపై యురేనియం ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. ఇక్కడి నీళ్లు తాగడంతో పుష్పవాణి కూతురు పుట్టుకతోనే చర్మవాదితో పుట్టింది. ఎన్ని మందుల వాడినా ప్రయోజనం లేకుండాపోయింది. ఇప్పటికి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతునే ఉన్నారు. అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని పుష్పవాణి వాపోతుంది. పంట పోలాలపైన యురేనియం వ్యర్థాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. కలుషిత నీరు కారణంగా సాగులో ఉన్న అరటి, మిరప, వేరుశనగ పంటలు ఎదుగుదలలేక గిటకబారిపోయాయి. పెట్టుబడులురాక గిట్టుబాటు కావని రైతులు పొలాలను బీళ్లుగా ఉంచుకున్నారు. టైలింగ్ పాండ్ పరిధిలోని కె.కె.కొట్టాల, కనంపల్లె, మబ్బుచింతలపల్లె గ్రామాల్లో వ్యవసాయ బోర్లు కూడా కలుషితమయ్యాయి. పంట పొలాల్లో భూగర్భజలాలు పారి భూమిపై తెల్లటి పొరలు ఏర్పడుతున్నాయి. పండ్లతోటలకు నీరందించే డ్రిప్ సిస్టం కూడా నాశనమైపోతోంది. ఎంతగానో నమ్మించి ప్లాంటును ఏర్పాటు చేసిన యుసిఐఎల్ యాజమాన్యం ఇచ్చిన మాట ఏదీ నిలబెట్టుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ అది కూడా కంటితుడుపు చర్యగానే మిగిలిచింది. నిత్యం ఉద్యోగాల కోసం ఉద్యమించాల్సిన పరిస్థితి. పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు దాదాపు 3 వేల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. దాని ఊసే లేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఓ కమిటిని నియమించింది. యూసిఐఎల్ సమీప గ్రామాల్లో పర్యటించి నివేదిక ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశించారు. అయా గ్రామాల్లో పర్యటించిన కమిటీ సర్కార్ కు నివేదికను సమర్పించింది. యురేనియం ప్రభావిత ప్రాంత గ్రామాలకు కృష్ణా జలాలు తరలించి మంచినీటిని అందించేందుకు పలు పథకాలకు ప్రభుత్వం రూపకల్పన చేస్తుంది. ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతున్నా యూరేనియం రెండో ప్లాటుకు యూసిఐఎల్ పావులు కదుపుతుంది. ప్రజాభిప్రాయ సేకరణకు ముందు ఆయా గ్రామాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించింది. ప్రజలను మభ్య పెట్టేందుకే యూసీఐఎల్ అభివృద్ధి పనులు చేపడుతుందని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. మొదటి ప్లాంట్ తోనే ప్రజల బతుకులు అస్తవ్యస్తమయ్యాయని, రెండు ప్లాంట్ కు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే పరిస్థితి లేదని హెచ్చరిస్తున్నాయి.

# 18 నుంచి ఇంటర్ క్లాసులు

**విజయవాడ, జనవరి 9, (ప్రజాపాలన) :** ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియ కోర్టు పరిధిలోకి వెళ్లిందని విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. అందుకే జీవో నెంబరు 23, వచ్చేవిద్యా సంవత్సరం నుంచి అమలు అవుతుందని, కోవిడ్ సంక్షోభం కారణంగా అడ్మిషన్లు ఆలస్యం అయ్యాయని అన్నారు. ఫస్ట్ ఇంటర్ అడ్మిషన్లు పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వం ఆన్ లైన్ అడ్మిషన్ నిర్ణయం తీసుకున్నామన్న ఆయన 50 శాతం మేర అడ్మిషన్లయ్యాక కొన్ని కార్పోరేట్ కళాశాలలు స్టేలు తెచ్చుకున్నాయని ఆయన అన్నారు.వచ్చే ఏడాది నుంచి ఆన్ లైన్ అడ్మిషన్లకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని, ప్రస్తుతం ఆఫ్ లైన్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ అడ్మిషన్ల ప్రక్రియ 17 తేదీ వరకూ కొనసాగుతుందని 18 తేది నుంచి జూనియర్ కాలేజీల తరగతులు ప్రారంభవుతాయని ఆయన అన్నారు. ప్రాక్టికల్స్ కూడా ఈ విద్యా సంవత్సరంలోనే నిర్వహిస్తామన్న ఆయన 30 శాతం మేర సిలబస్ ను తగ్గించామని అన్నారు. ప్రైవేటు కళాశాలలు గత విద్యా సంవత్సరం ఫీజులో 30 శాతం తగ్గించి 70 శాతం ఫీజులు మాత్రమే తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# జగన్ హయంలోనే..ఎందుకిలా

**విజయవాడ, జనవరి 9, (ప్రజాపాలన) :** ఎప్పుడూ లేనిది ఎందుకిలా? ఎవరు చేస్తున్నారు? కావాలనే చేస్తున్నారా? లేక కాకతీళయంగా జరుగుతున్న వేనా? ఈ ప్రశ్నలన్నింటికీ మాత్రం ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ప్రధానంగా జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయి. ఇది రాజకీయ ప్రేరితమా? కావాలని చేస్తున్నారా? అన్నది పోలీసు విచారణలో తేలాల్సి ఉంది. కానీ ఈ వరస సంఘటలు మాత్రం జగన్ ప్రభుత్వానికి ఇబ్బందిగానే మారుతున్నాయి. నిజానికి ఎవరు అధికారంలో ఉన్నా మతపరమైన విశ్వాసాలతో ఆడుకోరు. రాజకీయంగా తనకు నష్టం కలిగిస్తుందని తెలుసు. జగన్ హిందూ ద్వేషి కాదు. మతపరమైన వివాదాల జోలికి అసలే పోరు. అలాగని ఏపీలో ఉన్న చిన్నా చితకా దేవాలయాన్నింటికీ భద్రత కల్పించాలన్నా అది ఆచరణలో సాధ్యపడదు. దీనిని అవకాశంగా తీసుకుని ప్రభుత్వాన్ని బద్నాం చేయాలన్న ఉద్దేశ్యంతోనే హిందూ దేవాలయాలపై వరస దాడులు జరుగుతున్నాయని సులువుగానే అర్థమవుతుంది.అయితే ఇలా దాడులు పాల్పడే వారిని పట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై నే ఉంది. దాడులకు సంబంధించిన లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం కూడా ప్రభుత్వమే చెప్పాల్సి ఉంటుంది. అంతర్వేది రథం దగ్ధం రాష్ట్రమంతటా కలకలం రేపింది. దీనిపై జగన్ స్వయంగా సీఐబీ విచారణకు ఆదేశించారు. ఆ తర్వాత దుర్గగుడిలో వెండి సింహాలు మాయమయ్యాయి. అయితే లాక్ డౌన్ సమయంలో కొందరు డబ్బుల కోసం ఇవి చేసి ఉంటారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.ఇక తాజాగా విజయనగరం జిల్లాలోని రామతీర్థంలో రాముడి విగ్రహం ధ్వంసం కేసు మరో మారు చర్చనీయాంశమైంది. దీనిపై జగన్ సీరియస్ అయి నిందితులను పట్టుకోవాలని ఆదేశించారు. ఇదిలా ఉండగానే తూర్పు గోదావరి జిల్లాలో రాజమండ్రిలో సుబ్రహ్మణ?యేశ్వరి స్వామి ఆలయంలో కూడా విగ్రహాల ధ్వంసం జరిగింది. ఇలా వరస సంఘటనలు కలకలం రేపుతున్నాయి. ఇది ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకే కొందరు దీనిని చేస్తున్నారని వైసీపీ నేతలు భావిస్తున్నారు. ఏది ఏమైనా హిందూ దేవాలయాలపై దాడులను నియంత్రించకపోతే జగన్ ప్రభుత్వం విమర్శలను ఎదుర్కొనక తప్పదు.

# సేనా, పవార్..మధ్యలో కాంగ్రెస్

**ముంబై, జనవరి 9, (ప్రజాపాలన) :** మహారాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ ఆటలో అరటిపండుగా మారిపోనుంది. ఉద్దండుడైన శరద్ పవార్ వ్యూహంతో కాంగ్రెస్ మహారాష్ట్ర రాజకీయాల నుంచి నిష్క్రమించే పరిస్థితి కన్పిస్తుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లో మాదిరిగానే కాంగ్రెస్ పరిస్థితి మహారాష్ట్రలోనూ అయ్యేందుకు ఎంతో దూరం లేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. మహారాష్ట్రలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేనలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఏడాది దాటిపోయింది.అయితే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆ పార్టీ నేతల ఆరోపణ. అంతా ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ చెప్పినట్లే ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే నడుచుకుంటున్నారని, కీలక నిర్ణయాల్లోనూ తమ అభిప్రాయాలను తీసుకోవడం లేదన్నది వారి వాదన. అంతేకాదు మంత్రి వర్గ సమావేశాల్లో మాత్రమే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు తమకు తెలుస్తున్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. దీంతో పాటు ఎన్నికల విషయంలోనూ కాంగ్రెస్ ను ఆ రెండు పార్టీలు పక్కన పెడుతున్నాయంటున్నారు. ఏ ఎన్నికలు జరిగినా తమకు తగిన ప్రాతినిధ్యం లభించడం లేదన్నది మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతల ఆవేదన. గతంలో జరిగిన ఎన్నికలతో పాటు త్వరలో జరగనున్న ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు తక్కువ స్థానాలను కేటాయించాలన్న ఉద్దేశ్యంతో శివసేన, ఎన్సీపీలు ఉన్నాయంటున్నారు.మహారాష్ట్రలో బలంగా ఉన్న రెండు ప్రాంతీయ పార్టీలు శివసేన, ఎన్సీపీలు కలిస్తే విజయానికి ఇక తిరుగుండదని వారు భావిస్తున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీని తక్కువగా చూస్తున్నారంటున్నారు. ఈ మేరకు మహారాష?ట్ర కాంగ్రెస్ నేతలు ఇటీవల సోనియాగాంధీకి లేఖ రూపంలో తెలియజేశారట. ఇలాగే చూస్తూ ఊరుకుంటే శివసేన, ఎన్సీపీలు కలసి కాంగ్రెస్ ను మహారాష్ట్రలో నామరూపాల్లేకుండా చేస్తాయని ఆ లేఖలో పేర్కొన్నారని తెలిసింది. మొత్తం మీద కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మేలుకోకుంటే భవిష?యత్ ఉండదన్నది ఆ పార్టీ నేతల అభిప్రాయం.


# తిరుపతి ఎన్నికల్లో గ్లామర్

**తిరుపతి, జనవరి9, (ప్రజాపాలన) :** రుపతి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో సినీ గ్లామర్‌కు కూడా గతంలో పట్టం కట్టారు ఓటర్లు. ఎన్టీఆర్, చిరంజీవి తిరుపతి నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారే. గెలుపోటములను పక్కనపెడితే వారి పోటీ ప్రభావం సమీప నియోజకవర్గాలపైనా పడింది. ఇప్పుడు బీజేపీ కూడా అనే ప్లాన్‌ను నమ్ముకున్నట్టు ఉంది. అలనాటి హీరోయిన్లను బీజేపీలో చేర్చుకుని జరగబోయే తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల ప్రచారానికి గ్లామర్ తీసుకు రాబోతున్నారు. పనిలో పనిగా ఫైర్‌బ్రాండ్ రోజా దూకుడికి కళ్లెం వేసే ప్లాన్‌ను కూడా ఇప్పుడు బీజేపీ అమలు చేయబోతుందటచిత్తూరు జిల్లా రాజకీయాల్లో గ్లామర్ షో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. నాటి హీరోయిన్లు వాణీ విశ్వనాథ్, ప్రియారామన్‌లతో ఇప్పటికే బీజేపీ నేతలు టచ్‌లోకి వెళ్లారు. మంచి ముహూర్తం చూసుకుని కాషాయ కండువా కప్పుకోబోతున్నట్టు సమాచారం. పార్టీలో తగిన ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారట కమలనాథులు. ముఖ్యంగా నగరిలో రోజాకు పోటీగా వచ్చే ఎన్నికల్లో వాణి విశ్వనాథ్‌ను బరిలో దించుతారని చెవులు కొరుక్కుంటున్నారు. తిరుపతి లోక్‌సభ ఉపఎన్నిక నుంచే దీనికి సంబంధించిన రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేయబోతున్నారట. నగరి నియోజకవర్గానికి కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. తమిళనాడుకు సరిహద్దుల్లో ఉంటుంది. ఇక్కడి ఓటర్లలో సగానికిపైగా తమిళ ఓటర్లే ఉంటారు. అందుకే గతంలో ఇక్కడ టీడీపీ పలు ప్రయోగాలు చేసింది. టీడీపీ నుంచి 1994లో నిర్మాత దొరస్వామిరాజు గెలిచారు. తర్వాత టీడీపీ నుంచి హీరోయిన్ రోజా బరిలో దిగినా సక్సెస్ కాలేదు. అయితే అదే రోజా వైసీపీలో చేరాక 2014, 2019 ఎన్నికల్లో వరసగా గెలిచారు. 2019లోనే వాణి విశ్వనాథ్ టీడీపీలో చేరతారనే ప్రచారం జరిగింది. అప్పట్లో సీఎం చంద్రబాబుతోనూ ఆమె భేటీ అయ్యారు. నగరిలో రోజాపై వాణి విశ్వనాథ్ పోటీ చేస్తారని అనుకున్నారు. ఆ సమయంలో రోజా, వాణి విశ్వనాథ్ మధ్య మాటల తూటాలు పేలాయి. అయితే గాలి ముద్దుకృష్ణమనాయుడు కుటుంబానికి చంద్రబాబు టికెట్ ఇవ్వడంతో వాణి విశ్వనాథ్ టీడీపీలో చేరలేదు.ఇప్పుడు తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నిక ఉండటంతో నాడు టీడీపీ వేసిన ప్లాన్‌ను ఇప్పుడు బీజేపీ అమలు చేస్తోందట. రోజా ఎక్కడ ప్రచారం చేస్తే అక్కడ వాణి విశ్వనాథ్‌ను ప్రచారానికి పంపాలని అనుకుంటున్నారట. ఆమె కూడా వచ్చిన ఈ ఛాన్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో జార విడుచుకోవద్దని భావిస్తున్నట్టు సమాచారం. ఎమ్మెల్యే రోజాకు సరైన కౌంటర్ ఇచ్చేందుకు తాను సిద్ధమని బీజేపీ నేతలకు వాణి విశ్వనాథ్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ విషయం తెలిసినప్పటి నుంచి వైసీపీ కొత్త చర్చ మొదలుపెట్టిందట. సినీ తారల వల్ల పెద్దగా ఉపయోగం లేదని.. గతంలోనూ వాణి విశ్వనాథ్ ఇలా వచ్చి అలా కనిపించకుండా పోయారని సెటైర్లు వేస్తున్నారట.

# తేజస్వీకి సీఎంకు మ్యాప్...

**పాట్నా, జనవరి 9, (ప్రజాపాలన) :** బీహార్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెలలు కూడా దాటలేదు. అప్పుడే సంక్షోభం తలెత్తింది. అతి తక్కువ స్థానాలతో అధికారానికి దూరమైన ఆర్జేడీ ఎలాగైనా ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలని ఉవ్విళ్లూరుతుంది. జేడీయూలో ఉన్న అసంతృప్తిని సొమ్ము చేసుకునే ప్రయత్నంలో తేజస్వి యాదవ్ ఉన్నారు. అందుకే మైండ్ గేమ్ మొదలు పెట్టారు. బీహార్ లో 17 మంది జేడీయూ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని, త్వరలోనే ప్రభుత్వం కుప్ప కూలడం ఖాయమని పెద్ద యెత్తున ప్రచారం జరుగుతుంది.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏపార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. 75 స్థానాలతో బీజేపీ అతి పెద్ద పార్టీగా ఉంది. ఆ తర్వాత 74 స్థానాలతో ఆర్జేడీ ఉంది. 48 స్థానాలను కైవసం చేసుకున్న జేడీయూ ముఖ్యమంత్రి పదవిని దక్కించుకుంది. అయితే ఈ నేపథ్యంలో అరుణాచల్ ప్రదేశ్ లో జేడీయూకు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలను బీజేపీ చేర్చుకోవడంతోనే ఈ రచ్చ స్టార్టయింది. జేడీయూ నేతలను చేర్చుకోవడాన్ని నితీష్ కుమార్ తప్పుపట్టడంతో తేజస్వి యాదవ్ ఈ ప్రచారాన్ని ప్రారంభించారంటున్నారు.బీహార్ లో ప్రస్తుతం బీజేపీ కూటమికి 127 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. ఆర్జేడీ కూటమికి 116 మంది ఎమ్మెల్యేలున్నారు. ఇద్దరి మధ్య తేడా 11 మంది మాత్రమే. అయితే జేడీయూ సభ్యులను 17 మందిని చేర్చుకునే అవకాశం లేదు. వారిపై అనర్హత వేటు పడే అవకాశముంది. స్పీకర్ బీజేపీ కూటమికి చెందిన వారు కావడంతో ఎమ్మెల్యేలు అంత సులువుగా రారు. మళ్లీ ఎన్నికలంటే ఏ ఎమ్మెల్యే కూడా సుముఖంగా ఉండరు. మరి తేజస్వి యాదవ్ ఎందుకు సవాల్ విసురుతున్నారన్నది ప్రశ్న.17 మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకునేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నామని కూడా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ తన ఎమ్మెల్యేలతో సమావేశమయినట్లు తెలిసింది. తేజస్వి యాదవ్ మైండ్ గేమ్ ఆడుతున్నారని, ఎవరూ పార్టీలో అసంతృప్తిగా లేరని ఆయన చెబుతున్నారు. పైగా బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండటంతో జేడీయూ ఎమ్మెల్యేలు నితీష్ కుమార్ ను కాదని తేజస్వి యాదవ్ వైపు చేరే అవకాశం లేదని అంటున్నారు. మొత్తం మీద తేజస్వి యాదవ్ కు తొందరగా ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోవాలన్న ఆరాటంలో ఉన్నారు.

# రజనీ మద్దతు కోసం... పార్టీలు



**చెన్నై, జనవరి 9 (ప్రజాపాలన) :** రజనీకాంత్ పార్టీని పెట్టనని ప్రకటించా రు. దీంతో తమిళనాడులో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఊపిరిపీల్చుకున్నాయి. డీఎంకే, అన్నాడీఎంకేలు రజనీకాంత్ నిర్ణయాన్ని స్వాగతించాయి. ఆయన ఆరోగ్యంతో ఉండాలని కోరుకంటున్నామని దాదాపు అన్ని పార్టీలు ప్రకటించాయి. రజనీకాంత్ పార్టీ వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో అన్నాడీఎంకే, డీఎంకే కూటముల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంటుంది.అయితే ఇప్పుడు మరో కొత్త వ్యూహాలకు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. రజనీకాంత్ పార్టీ పెట్టకపోయినా ఆయన మద్దతు పొం దాలన్నది ఇప్పుడు రెండు పార్టీల ఆలోచన. రజనీకాంత్ పార్టీ పెడుతున్నా నని ప్రకటించిన వెంటనే ఏ పార్టీ కూడా పెద్దగా స్పందించలేదు. డీఎంకే, అన్నాడీఎంకేలు కూడా సంయమనం పాటించాయి. రజనీకాంత్ పార్టీ పెడితే లాభం అన్నాడీఎంకేకే. ప్రభుత్వ వ్యతిరేక ఓటును రజనీకాంత్ చీల్చుకుంటే తాము లబ్ది పొందవచ్చని అన్నాడీఎంకే భావించింది.అదే సమయంలో రజనీకాంత్ పార్టీ పెడితే బాగా నష్టపోయేది డీఎంకేనే. అందుకే రజనీకాంత్ పార్టీ పెడతానని చెప్పగానే కొందరు డీఎంకే ద్వితీయ శ్రేణి నేతలు సోషల్ మీడియాలో రజనీకాంత్ కు వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించారు. అయితే స్టాలిన్ వారిని సంయమనం పాటించాలని కోరారు. ఇప్పుడు రజనీకాంత్ రాజకీయాల్లోకి రావడం లేదని ప్రకటించడం తో ఆయన మద్దతు కోసం అన్నాడీఎంకే, డీఎంకే ప్రయత్నిస్తున్నాయి. రజనీకాంత్ కు తమిళనాడు వ్యాప్తంగా లక్షల సంఖ్యలో అభిమానులు ఉన్నారు. గతంలోనూ రజనీకాంత్ ఒకసారి డీఎంకేకు మద్దతుగా నిలిచారు. అయితే ఈసారి రజనీకాంత్ ఎవరికి మద్దతిస్తారన్న చర్చ జోరుగా సాగుతుంది. రజనీకాంత్ ఆరోగ్యంపై పరామర్శ పేరుతో ఆయన వద్దకు వెళ్లాలని డీఎంకే, అన్నాడీఎంకే నేతలు భావిస్తున్నారు. పరామర్శకు వెళ్లి తమకు మద్దతు తెలపాలని కోరనున్నాయి. మొత్తం మీద రజనీకాంత్ పార్టీ పెట్టకపోయినా ఆయన మద్దతు కోసం మాత్రం అన్ని పార్టీలూ పాకులాడుతున్నాయి. మరి రజనీకాంత్ మద్దతు ఎవరికి ఉంటుందనేది చూడాల్సి ఉంది.

# వైఎస్ మున్సిపాల్టీపై చర్చ

**విజయవాడ, జనవరి 9, (ప్రజాపాలన) :** కృష్ణా జిల్లాలో నాలుగు ఊళ్ళను కలిపి ప్రభుత్వం మున్సిపాలిటీగా మారుస్తూ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయ రచ్చకు తెరలేపింది. మున్సిపాలిటీగా మార్చటంపై కాదు వివాదం ఆ మున్సిపాలిటీకి ప్రభుత్వం పెట్టిన పేరుపై జరుగుతోంది రచ్చ. వైఎస్సార్ మున్సిపాలిటీగా పేరు పెట్టడంతో రాజకీయ రాద్ధాంతానికి కారణమవుతోంది. బెజవాడ శివారు ప్రాంతాలుగా ఉన్న వాటిలో పెనమలూరు నియోజకవర్గం కూడా ఒకటి. బెజవాడ తూర్పు నియోజకవర్గానికి ఆనుకునే ఈ నియోజకవర్గం కూడా ఉంది. బెజవాడ సిటీ మాదిరిగానే ఈ నియోజకవర్గంలో సగభాగం దాదాపు అభివృద్ధి చెందింది. పెద్ద పెద్ద కాంప్లెక్సులు, విశాలమైన రోడ్లు, అభివృద్ధి పనులతో ఇక్కడ సిటీ కల్చరే ఉంటుంది. ఇందులో ప్రధానంగా కానూరు, యనమలకుదురు, తాడిగడప, పోరంకి గ్రామాలు ఉన్నాయి. ఈ నాలుగు కూడా పూర్తి స్థాయిలో బెజవాడ సిటీ మాదిరిగానే అభివృద్ధి చెందాయి. వీటిని బెజవాడ కార్పొరేషన్లో కలిపి గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ గా మారుస్తామని చెప్పినా వ్యతిరేకత రావటంతో అమలుకాలేదు.అయితే ఇప్పుడు ఈ నాలుగు గ్రామాలను కలిపి ఓ మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మున్సిపాలిటీకి వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీగా నామకరణం చేసింది. తొలుత మున్సిపాలిటిగా మార్చటంపై వ్యతిరేకత తెలిపిన టీడీపీ ఇప్పుడు పేరుపై అభ్యంతరాలు లేవనెత్తింది. ఈ నాలుగు గ్రామాల్లో టీడీపీ సానుభూతి పరులు ఎక్కువగా ఉండటంతోపాటు కమ్మ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో స్థిరాస్తులు కలిగి ఉన్నారు. ఇక్కడ వైఎస్సార్ పేరు పెట్టడంపై టీడీపీ అభ్యంతరాలు లేవనెత్తింది. జిల్లాలో అనేక మంది ఆదర్శనీయులు ఉండగా జిల్లాతో సంబంధంలేని వైఎస్ పేరు ఎలా పెడతారని ప్రశ్నిస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక అభివృద్ధి పని కూడా ఈ గ్రామాల్లో జరగలేదని అలాంటపుడు ఇక్కడ వైఎస్ పేరు పెట్టడమేంటని ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజల మనోభావాలు, అభిప్రాయాలు తెలుసుకోకుండా మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరు పెట్టడాన్ని తప్పుబడుతున్నారు. వైఎస్సార్ పేరుపై టీడీపీ అభ్యంతరాలు వ్యక్తంచేయటంపై స్థానిక ఎమ్మెల్యే పార్థసారథి కూడా గట్టిగా బదులిస్తున్నారు. వైఎస్ రాష్ట్రస్థాయి నేతని ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వల్లే ఈ ప్రాంతానికి చెందిన వారు అనేక మంది ఇంజినీర్లు, డాక్టర్లు అయ్యారని తెలుసుకోవాలంటున్నారు. మొత్తానికి వైఎస్సార్ పేరు మున్సిపాలిటీకి పెట్టడంతో రచ్చ జరుగుతోంది. వైసీపీ, టీడీపీ సవాళ్ళు ఏ స్థాయికి వెళతాయో చూడాలి

# సోమవారం సీఎంలతో ప్రధాని సమావేశం


**న్యూఢిల్లీ, జనవరి 9, (ప్రజాపాలన) :** భారత్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ ప్రక్రియ మొదలవనున్న నేపథ్యంలో ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో భేటీ కానున్నారు. సోమవారం 4 గంటలకు ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎంలో సమావేశం అవుతారని ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కరోనా వ్యాక్సిన్ పంపిణీ నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. వ్యాక్సిన్ పంపిణీ, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు తదితర అంశాలపై ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ చర్చించనున్నట్లు తెలుస్తోంది. జనవరి 13 నుంచి దేశవ్యాప్తంగా కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. తొలి దశలో 30 కోట్ల మందికి టీకా ఇవ్వనున్నారు.

కొవిడ్ వారియర్స్, ఆరోగ్య కార్యకర్తలు, వృద్ధులకు తొలి దశలో టీకా అందజేస్తారు. కర్నాల్, ముంబై, చెన్నై, కోల్‌కతా సహా దేశవ్యాప్తంగా 37 స్టోరేజ్ సెంటర్లలో వ్యాక్సిన్ నిల్వలకు సంబంధించిన ఏర్పాట్లను కేంద్ర ఆరోగ్య శాఖ పూర్తి చేసింది.సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఉత్పత్తి చేసిన కొవిషీల్డ్ (ఆక్స్‌ఫర్డ్ వ్యాక్సిన్), భారత్ బయోటెక్ కొవాగ్జిన్ వ్యాక్సిన్లకు దేశంలో అత్యవసర వినియోగానికి డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి శుక్రవారం దేశవ్యాప్తంగా రెండోసారి డ్రై రన్ నిర్వహించారు.

## నందమూరి వంశంతో తెగతెంపులు

విజయవాడ, జనవరి 9, (ప్రజాపాలన) : నందమూరి కుటుంబం అంటే ప్రాణం పెట్టే వారు ఏపీ నిండా ఉన్నారు. వారికి చంద్రబాబు కంటే కూడా ఎన్టీయార్ బ్లడ్ చాలా ముఖ్యం. అటువంటి వారిలో అగ్ర తాంబూలం ప్రస్తుత వైసీపీ మంత్రి కొడాలి నానిదే అని చెప్పాలి. ఆయనకు నందమూరి ఫ్యామిలీతో ఉన్న బంధం చాలా గొప్పది. హరికృష్ణ వెన్నంటి ఉండే కొడాలి నానికి ఆయన తనయుడు జూనియర్ ఎన్టీయార్ తో కూడా సోదర సమానమైన ప్రేమ ఉంది. ఇంతలా పెనవేసుకుపోయిన ఈ బంధానికి ఇపుడు బీటలు పడినట్లుగా చెబుతున్నారు. హరికృష్ణ మరణించి ఇప్పటికి రెండున్నరేళ్ళు అయింది. ఆయన ఉన్నపుడు అంతా సాఫీగా సాగిన వ్యవహారం ఇపుడు అడ్డం తిరిగింది అంటున్నారు. హరికి తోడు నీడగా ఉండే కొడాలి నాని ఆయన మరణానంతరం జూనియర్ తో కూడా గతంలోలా రిలేషన్స్ మెయింటెయిన్ చేయడంలేదని చెబుతున్నారు. ఇక జూనియర్ సైతం కొడాలి నాని పట్ల మునుపటి ప్రేమాభిమానాలను చూపడం లేదని అంటున్నారు. కొడాలి నాని బోల్డ్ గా మాట్లాడడమే కాకుండా వైసీపీలో ఫైర్ బ్రాండ్ మంత్రిగా కొనసాగుతూండడంతో తనకు తన ఇమేజ్ కి అది డ్యామేజ్ అని తలచే జూనియర్ కొడాలి నానితో దూరం పాటిస్తున్నారు అన్నది ఒక టాక్. ఇక గతంలో టీడీపీ సారధ్యాన్ని జూనియర్ అయినా బాలయ్య అయినా చేపట్టాలి అని కొడాలి నాని లాంటి వారు తరచూ అనేవారు. వైసీపీలో మంత్రిగా జగన్ కి అత్యంత సన్నిహితుడిగా నాని మారాక నందమూరి ఫ్యామిలీ కూడా ఆయన మీద గుస్సా అవుతోంది అంటున్నారు. అందుకే తాజాగా బాలయ్య కొడాలి నానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక మాటలు కాదు చేతల్లో జవాబు చెబుతామని బాలయ్య కొడాలి నానిని ఉద్దేశించి అనడం వెనక ఆయన్ని జగన్ మనిషిగా వైసీపీ నేతగా కలిపి కట్టేసిన సందేశం దాగి ఉందని అంటున్నారు. ఇక కొడాలి నాని కూడా ఈ మధ్య తరచూ చేస్తున్న కొన్ని కామెంట్స్ ఆసక్తికరంగా ఉన్నాయి. జగనే ఏపీకి సుదీర్ఘ కాలం సీఎం. మరో నేతకు అసలు చాన్స్ లేదు అని కొడాలి నాని జోస్యం చెబుతున్నారు. టీడీపీ పని అయిపోయిందని కూడా కొడాలి నాని గట్టిగానే అంటున్నారు. జూనియర్ వచ్చినా మరెవరు వచ్చినా కూడా టీడీపీని నిలబెట్టలేరు అని ఆ మధ్యన కొడాలి నాని నోటి వెంట వచ్చిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. మొత్తానికి చూస్తే నానికి నందమూరి వారికి మధ్య ఎనలేని దూరం పెరిగింది అంటున్నారు. నాని కమ్మల పార్టీగా ఉన్న టీడీపీని దారుణంగా అటాక్ చేయడం కూడా నందమూరి వారి ఆగ్రహానికి మరో ప్రధాన కారణమని విశ్లేషిస్తున్నారు. చూడాలి ఈ బంధం విచ్చిన్నం కావడం శాశ్వతమా లేక తాత్కాలికమా అన్నది.

## ఈసీ ఎందుకు... విజయసాయి ఉండగా..



విజయవాడ, జనవరి 9, (ప్రజాపాలన) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో కూడా తెలియని పని..! స్థానిక ఎన్నికలు నిర్వహించాలని స్టేట్ ఎలక్షన్ కమిషనర్ ఎప్పటి నుండో ప్రయత్నిస్తూ ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలి, ఏ తేదీల్లో నిర్వహించాలన్నది ఎస్.ఈ.సీ. ఇష్టం. కానీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం పరిస్థితి వేరేలా ఉన్నాయి. స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ అనుకోవడం.. అందుకు వైసీపీ నాయకులు, ప్రభుత్వం ఏ మాత్రం ఇష్టపడకపోవడం చూస్తూనే వచ్చాం. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. కోర్టులను కూడా ఆశ్రయించారు. కోర్టులు కూడా ఆయనకు అనుకూలంగా తీర్పును ఇచ్చాయి. ఆయన ఫిబ్రవరిలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అనుకుంటూ ఉండగా.. వైసీపీ ముఖ్య నేత ఎంపీ విజయసాయిరెడ్డి మాత్రం తనదైన శైలిలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు చేస్తూ ఉన్నారు. విజయ సాయి రెడ్డి ఇటీవల మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఏప్రిల్, మేలో జరుగుతాయని తమ పార్టీ విశ్వసిస్తుందని ఆయన అన్నారు. ఈ మాటలకు అర్థం.. ఎన్నికలు నిర్వహించడం.. నిర్వహించకపోవడం అన్నది..తమ చేతుల్లోనే ఉందని..! నిమ్మగడ్డ రమేష్ కుమార్ పదవీ కాలం.. మార్చితో ముగుస్తుండడంతో ఎన్నికలు నిర్వహించడం వంటి అంశాలు తమ చేతుల్లోనే ఉండనున్నట్లు వైసీపీ వర్గాలు నమ్ముతూ ఉన్నాయి. నిమ్మగడ్డ రమేష్ కుమార్ రిటైరైన తర్వాత.. కనగరాజును నియమించుకున్న తర్వాత ఎన్నికలను నిర్వహించాలని అనుకుంటూ ఉన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల కరోనా పూర్తిగా అంతమైపోతుంది ఏకగ్రీవాలతో ఎన్నికలను పూర్తి స్థాయిలో ఏకపక్షంగా నిర్వహించుకునే అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వైసీపీ వర్గాలు అనుకుంటూ ఉన్నాయి. తిరుపతి ఉపఎన్నిక మార్చిలోపు జరగాల్సి ఉండగా.. అది పూర్తయిన తర్వాత వైసీపీ స్థానిక ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉందని అంటున్నారు. స్థానిక ఎన్నికల బాధ్యత తనపైనే ఉన్నట్లుగా విజయసాయిరెడ్డి చెబుతూ ఉన్నారు.. ఎన్నికలు ఎప్పుడో విజయసాయి ఇష్టమనే విషయానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు వచ్చారు. ఏది ఏమైనా తాము అనుకున్నప్పుడే ఎన్నికలను నిర్వహించాలని వైసీపీ ప్రభుత్వం అనుకుంటోంది.

# మొక్కజొన్నకు గిట్టుబాటు ఎక్కడ?

విజయవాడ, జనవరి 9, (ప్రజాపాలన) : 'ప్రతి రైతుభరోసా కేంద్రాన్ని కొనుగోలు కేంద్రంగా మారుస్తాం. రైతు పండించిన ప్రతి గింజనూ కొంటాం. మద్దతు ధర కల్పించేందుకు రూ.3,300 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం' అని ప్రభుత్వం చేసే ప్రకటనలు ఘనంగా ఉన్నా... ఆచరణకు వచ్చేసరికి రైతుకష్టం రైతుదే అన్నతీరున తయారైంది. రాష్ట్రప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నను కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పినా... ఎక్కడా మొక్కజొన్న రైతుకు గిట్టుబాటు ధర లభ్యంకాని పరిస్థితి నెలకొంది. మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ.1850. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రూ. 1850కు కొంటున్నా... అక్కడ పండించిన పంటను అంతా కొనుగోలు చేయకపోవడంతో రైతులు రూ.1100 నుంచి రూ.1300కు నష్టాలకే అమ్ముకుంటున్నారు. ఈ క్రాప్‌లో ఉండి రైతుభరోసా కేంద్రాల్లో పంటను రిజిస్టర్ చేసుకున్న రైతు నుంచి ఎకరాకు 22 క్వింటాళ్లను మాత్రమే తీసుకుంటామని, అంతకుమించి పండిస్తే తీసుకోబోమని మార్క్‌ఫెడ్ అధికారులు తెగేసి చెబుతున్నారు. దీంతో మిగిలిన పంటను రైతులు నష్టాలకు అమ్ముకుంటున్నారు. ఐదెకరాల్లోపు ఉన్న రైతుల నుంచి మాత్రమే పంటను కొనుగోలు చేస్తామనే నిబంధన ఉండటంతో కొంత ఎక్కువ భూమి ఉన్న రైతుకు ప్రభుత్వం ఇచ్చే కనీస మద్దతు ధర దొరకని పరిస్థితి నెలకొంది. ఖరీఫ్‌లో ఈ ఏడాది దాదాపు మూడు లక్షల ఎకరాల్లో మొక్కజొన్నను రైతులు సాగు చేశారు. కర్నూలు, విజయనగరం, అనంతపురం, శ్రీకాకుళం, కృష్ణా, విశాఖపట్నం, చిత్తూరు జిల్లాల్లో మొక్కజొన్నను అధికంగా సాగుచేశారు. కర్నూలు జిల్లాలో లక్షా 16 వేల



ఎకరాలు, విజయనగరం జిల్లాలో 47 వేల ఎకరాలు, అనంతపురం జిల్లాలో 44 వేల ఎకరాలు, శ్రీకాకుళం జిల్లాలో 37 వేల ఎకరాల్లో సాగు చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఎకరాకు 30 నుంచి 40 కింటాళ్ల వరకు మొక్కజొన్న దిగుబడి వస్తుంది. ఈ క్రాప్, రిజిస్ట్రేషన్, 22 క్వింటాళ్లు, భూవరి మితికి తోడు మార్క్‌ఫెడ్ అధికారులు చెప్పే తేమశాతం, నాణ్యతలాంటి కారణాలతో రైతులకు ఎక్కడా గిట్టుబాటు రాని పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఇప్పటి వరకూ కొనుగోలు కేంద్రాల నుంచి గోడౌన్లకు మొక్కజొన్న పంటను రవాణా చేసేందుకు కాంట్రాక్టును ఫైనల్ చేయకపోవడంతో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నామమాత్రంగానే కొనుగోలు చేస్తున్నారు. రైతులు పండించిన పంటలో 30 శాతం కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా రెండు శాతం కూడా మొక్కజొన్నను కొనుగోలు చేయలేదు. ఈ నెల 5న కృష్ణా జిల్లా మైలవరంలో మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని అడిగిన 14 మంది రైతులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం చర్చనీయాంశమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం కనీస మద్దతు ధరలైనా దక్కేలా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయంలో రైతులు పెట్టుబడులు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం కనీస మద్దతు ధరలు ప్రకటించడం లేదు. ప్రభుత్వం ఇచ్చే కనీస మద్దతు ధర కూడా రైతులకు గిట్టుబాటు కాని పరిస్థితి ఉంది. పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో తగ్గించుకునేందుకు ప్రభుత్వమే రైతు పండించిన పంటను మొత్తం కొనుగోలు చేయాలి.


# కూల్చివేతలు... నిర్మాణాలు...

విజయవాడ, జనవరి 9, (ప్రజాపాలన) : ఆయన కడతారు.. ఈయన కూలుస్తారు. ఆయన కూలుస్తారు. ఈయన కడతారు. ఇదీ ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న పరిస్థితి. చంద్రబాబు ఆనవాళ్ళు లేకుండా చేయాలని జగన్ తొలి రోజు నుంచి ప్రయత్నం చేస్తున్నారు. జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వస్తున్నారు. ప్రజాధనంతో ముడిపడి ఉన్న వాటిపై కూడా జగన్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలను స్వీకరించిన తర్వాత తొలుత కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికను కూల్చివేశారు. దీనిపై జగన్ విమర్శలను ఎదుర్కొనాల్సి వచ్చింది. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించారంటూ ఆ కట్టడాన్ని కూల్చివేశారు. అది తాత్కాలిక కట్టడమైనా దానిని ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించుకోవచ్చన్నది మేధావుల అభిప్రాయం. అయినా ప్రజా వేదికను జగన్ కూల్చివేశారు. ప్రధాన కారణం చంద్రబాబు హయాంలో నిర్మించడమే. ఇక తాజాగా చంద్ర బాబు కూల్చిన ఆలయాలను పునర్నిర్మాణాలకు జగన్ నడుంబిగించారు. ఆంధ్రప్రదేశ్ కొత్త రాష్ట్రంగా అవిర్భవించిన తర్వాత విజయవాడలో అనేక ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. పైగా పుష్కరాల టైంలో ఎక్కువ రద్దీ ఉంటుందని అప్పట్లో చంద్రబాబు విజయవాడలో రోడ్ల పైన, ఇరువైపులా ఉన్న దేవాలయాలను కూల్చివేశారు. ఆనాడు ఎన్ని విమర్శలు వచ్చినా చంద్రబాబు లెక్క చేయలేదు. అభివృద్ధి కోసమే తాను ఆలయాలను తొలగించి వేరే చోట నిర్మించాలనుకుంటున్నాని చంద్రబాబు అప్పట్లో ప్రకటించారు. కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో మత సామరస్యం దెబ్బతినడం, ఆలయాలపై వరస దాడులు జరుగుతుండటంతో జగన్ చంద్రబాబు కూల్చివేసిన ఆలయాలను పునర్నిర్మించే పనిలో పడ్డారు. దాదాపు ఐదు ఆలయాల పునర్నిర్మాణ పనులు జగన్ స్వయంగా ప్రారంభించారు. దుర్గగుడి అభివృద్ధికి జగన్ 70 కోట్ల నిధులను కేటాయించారు. ఇలా చంద్రబాబు కడితే జగన్ కూల్చివేయడం, ఆయన కూల్చివేస్తే జగన్ పునర్నించడం ఆంధ్రప్రదేశ్ లో ఆసక్తికరంగా మారింది. ఏపీలో రెండు పార్టీలు మతవిశ్వాసాలపై కన్నా రాజకీయ ప్రయోజనాలే ఎక్కువగా ఆశిస్తుండటమే ఇందుకు కారణం. జకీయాల్లో ఎత్తులకు పై ఎత్తులు చదరంగాన్ని తలపిస్తాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు దేవాలయాల చుట్టూ తిరుగుతున్నాయి. దేవతా మూర్తులకు జరుగుతున్న అపచారాలను ఎత్తి చూపుతూ విపక్షాలు చేస్తున్న విమర్శలు, ఆరోపణలతో జగన్ సర్కార్ ఉక్కిరి బిక్కిరి అవుతుంది. ఒక పక్క ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం, మరో పక్క బిజెపి ? జనసేన ద్వయం హిందుత్వ అజెండా విషయంలో పోటీ పడి మరీ రాజకీయం సాగిస్తున్నాయి. క్రైస్తవ మతాన్ని నమ్మే ముఖ్యమంత్రి ని ఈ పరిస్థితి ఇరకాటంలోకి నెడుతుంది. దాంతో దీనికి విరుగుడు ఆలోచించిన వైసిపి ముందుగా టిడిపి నోరు మూయించాలని నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కృష్ణా పుష్కరాల సమయంలో విజయవాడ లో అనేక దేవాలయాలను నాటి సర్కార్ తొలగించింది. కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ నిర్మాణానికి అడ్డంగా ఉన్న వాటిని కూల్చేసింది. నాడు దీనిపై వివాదం చెలరేగితే ప్రత్యామ్నాయంగా స్థలాన్ని కేటాయించి నిర్మిస్తామని చెప్పి ఆ వాగ్దానం అటకెక్కించింది. అదే ఇప్పుడు వైసిపి కి ఆయుధంగా మారింది. చంద్రబాబు హయాంలో పడగొట్టిన ఆలయాలను జగన్ చేతుల మీద పునర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిస్తే ప్రధాన పక్షం ముఖ్యమంత్రిపై చేస్తున్న మత దాడికి విరుగుడు లభించినట్లేనని వైసిపి వ్యూహం గా కనిపిస్తుంది. ఈ మేరకు విజయవాడలోని దాదాపు 9 ఆలయాలకు నేడు జగన్ శంకుస్థాపన చేయనున్నారు. దుర్గగుడి అభివృద్ధికి 70 కోట్లను కేటాయించారు. దేవు డు పేరుతో జరుగుతున్న రాజకీయా న్ని అదే దేవుడి సెంటిమెంట్ తో తిప్పికొట్టాలన్నది అధికారపార్టీ ఆలోచన. ఇది టిడిపి కి వాత పెట్టేదే అయినా బిజెపి కి మాత్రం సమాధానం చెప్పినట్లు కాదు. మరి వారికి జగన్ ఏ స్టెప్ వేస్తారు ? ఆలయాల పునర్ నిర్మాణ హడావిడి తో టిడిపి అనుసరించే కొత్త వ్యూహం ఎలా ఉంటుందనేది ఆసక్తికరమే.

## బావ, బావమరదుల సవాల్

అనంతపురం, జనవరి 9, (ప్రజాపాలన) : హిందూపురం.. ఈ నియోజకవర్గం టీడీపీకి కంచుకోట..! ఈ కంచుకోటలో జెండా ఎగరవేయాలని ఇతర పార్టీలు ప్రయత్నించాయి. పార్లమెంట్ సీట్ అయితే ఇటీవల ఎన్నికల్లో వైసీపీ సొంతం చేసుకుంది కానీ.. ఎమ్మెల్యే పదవిని మాత్రం చేజిక్కించుకోలేక పోయింది. పార్టీ ఏదైనా కానీ గెలుస్తున్న వాళ్ళు.. ఓడిపోతున్న వాళ్లు నాన్ లోకల్ అనే సంగతి తెలిసిందే. ముఖ్యంగా నందమూరి కుటుంబం సొంత ఊరు హిందూపురం కాకపోయినా కూడా 1983లో ఎన్టీఆర్‌ను ఇక్కడి ప్రజలు గెలిపించారు. ఆయన కుమారులు హరికృష్ణ, బాలకృష్ణలు హిందూపురం నుంచే అసెంబ్లీకి వెళ్లారు. బాలకృష్ణ కూడా ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారు. అందుకే గత ఎన్నికల్లో వైసీపీ కూడా గత ఎన్నికల్లో నాన్ లోకల్ లీడర్ కే టికెట్ ఇచ్చింది. గత ఎన్నికల్లో నాన్ లోకల్ లీడర్ మాజీ పోలీస్ అధికారి మహ్మద్ ఇక్బాల్ ను బరిలో దింపింది. మైనార్టీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయనే ఆయనకు వైసీపీ సీటు ఇచ్చింది. హిందూపురంలో వైసీపీ నేత నవీన్ నిశ్చల్ గతంలో రెండుసార్లు కాంగ్రెస్ నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత వైసీపీలో చేరారు. 2019 ఎన్నికల్లో నవీనే వైసీపీ అభ్యర్థిగా అనుకున్నా ఆఖరి నిమిషంలో మహ్మద్ ఇక్బాల్‌కు టికెట్ ఇచ్చింది వైసీపీ. కానీ ఇక్బాల్ ఓడిపోయారు. వైసీపీ హైకమాండ్ ఎమ్మెల్సీని చేసి హిందూపురం వైసీపీ ఇంఛార్జ్ బాధ్యతలు ఇచ్చారు. ఇక హిందూపురంలో నవీన్ నిశ్చల్ వర్గాన్ని ఇక్బాల్ పట్టించుకోలేదని ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తోంది. అక్కడి నుండే వైసీపీలో లోకల్, నాన్ లోకల్ సమస్య మొదలైంది. నవీన్ నిశ్చల్ పాల్గొనే ప్రతి సమావేశంలోనూ ఇదే అంశంపై చర్చ జరగడమే కాకుండా.. ఎక్కడి నుంచో వచ్చి హిందూపురంలో పెత్తనం చేయాలని చూస్తే ఊరుకోబోమని అంటున్నారు. ఇక ఈ సమస్య రాను రాను పెద్దదైతే వైసీపీకి ఎంపీ సీటు కూడా అక్కడ కోల్పోయే ప్రమాదం ఉంది. నవీన్ నిశ్చల్ స్థానికంగా బలమైన వ్యక్తి.. ఆయన అనుకుంటే వైసీపీలో అంతర్యుద్ధం మొదలయ్యేలా చేయగలరు. కాబట్టి ఈ లోకల్-నాన్ లోకల్ ప్రమాదం నుండి హిందూపురం వైసీపీ వీలైనంత త్వరగా బయట పడుతుందో లేదో..!

## సోము ఒంటరి ప్రయాణం




రాజమండ్రి, జనవరి 9, (ప్రజాపాలన) : ఏదెట్లా ఉన్నా సీనియర్లు సీనియర్లే. జనంలో ఫాలోయింగ్ లేకున్నా.. పార్టీలో సీనియర్ల అవసరం చాలా ఉంటుంది. సీనియర్లు కానీ.. కాస్త వెనక్కి తగ్గితే ఎవ్వారాల్లో చాలా మార్పులు వస్తయ్. జనాన్ని పోగేసే యంగ్ లీడర్లతో పాటు.. సీనియర్లు ముందుకు రాకుంటే ఏ పార్టీకి కలిసిరాదు. ఇప్పుడే బీజేపీ ఏపీ పాలిటిక్స్ లో కూడా ఇదే జరుగుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఎన్నో సమస్యలు ఉన్నయ్. కానీ... సీనియర్లు కలిసి రాక.. కేడర్ బలంగా లేక సోము వీర్రాజు ఒంటరి ప్రయాణం చేస్తున్నారు. ఏదో తన వెంట వచ్చే నలుగురితో వెళ్తున్నారే తప్ప.. సీనియర్లని తోడేసుకుని వాళ్ల వెంట వచ్చే వాళ్లు కూడా తోడుంటే చాలా కలిసొచ్చేది. కానీ.. బీజేపీలో పరిస్థితి కూడా తెలంగాణ కాంగ్రెస్ పరిస్థితి లాగే మారింది. అందుకే.. పాపం సోము వీర్రాజు పోరు హోరెత్తడం లేదు. బీజేపీ ఏపీలో కూడా వర్గపోరే పెద్ద ప్రాబ్లమ్ అయింది. రెండోసారి కూడా ఒకే వర్గానికి అధ్యక్ష పదవి ఇవ్వడం కూడా ప్రాబ్లమ్ అయి కూర్చుంది. దీనికి తోడు కన్నా లక్ష్మీ నారాయణ లాంటి లీడర్లు పెద్దగా కలిసి రాకపోవడం మైనస్. యాక్చువల్ గా విగ్రహాల ధ్వంసం లాంటి విషయం.. బీజేపీకి చాలా కలిసొస్తుంది. ఈ టైంలో.. కానీ బండి సంజయ్ లాంటి లీడర్ ఏపీలో ఉంటే.. రాజాసింగ్ లాంటి లీడర్ ఏపీలో ఉంటే.. ఎంపీ అర్వింద్ లాంటి లీడర్ ఏపీలో ఉంటే.. ఆ విధ్వంసాలు వేరేలా ఉండేయి.కానీ.. సోమూ వీర్రాజు ఎటూ పోలేకపోతున్నారు. కన్నా లక్ష్మీనారాయణతో పాటు.. మిగతా సీనియర్లు కూడా ఆ చూద్దాంలే అన్నట్లు ఉంటున్నారు. బీజేపీలో జాయిన్ అయిన కొంతమంది లీడర్లు కూడా ఏమోలేఅన్నట్లు ఉంటున్నారే తప్ప.. ముందుకు రావడం లేదు. అందుకే.. పార్టీకి మైలేజ్ తెచ్చే అంశాన్ని ఉత్తిగే వదిలేసుకుంటున్నారు అని.. సొంత పార్టీలోనే ఇంటలెక్చువల్స్ అభిప్రాయ పడుతున్నారట. ఇక పోతే.. ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలు కూడా బానే ఉన్నయ్. ముఖ్యంగా అమరావతి ఇష్యూ ఉంది. ఆ ఇష్యూలో కూడా బీజేపీ తగినంత మైలేజ్ తెచ్చుకోలేక పోతుంది. ఇకపోతే.. జనసేన ఎవ్వారంలో కూడా నో క్లారిటీస్. ఇద్దరికీ పొత్తులు కుదరడం లేదు. దొందూ దొందే అన్నట్లు తయారయ్యాయి పార్టీలు. అందుకే.. సోమూ వీర్రాజు ఏదో నెట్టుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారో. మరోసారి రామతీర్థం పర్యటన పెట్టుకుని.. కాస్త లాక్కు రావాలని ప్లాన్ వేస్తున్నారు. ఏమాత్రం వర్కవుట్ అవుతుందో చూడాలి.

# ఉత్తరాంధ్రలో జోరు పెరుగుతోందా

విశాఖపట్టణం, జనవరి 9, (ప్రజాపాలన) : ఉత్తరాంధ్ర జిల్లాలు నెమ్మదిగా ఫేస్ టర్నింగ్ ఇచ్చుకుంటున్నాయా అంటే అవుననే జవాబు చెప్పాలేమో. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఈ జిల్లాలు 2019 ఎన్నికల్లో అనూహ్యంగా ఫ్యాన్ నీడకు చేరాయి. మూడు జిల్లాల్లో అరంటే ఆరు సీట్లు తప్ప సైకిల్ పార్టీకి పెద్దగా ఏమీ దక్కలేదు. అయితే మొదటి నుంచి బలంగా ఉన్న శ్రీకాకుళం జిల్లాలో ఇపుడిపుడే రాజకీయ మార్పు కనిపిస్తోంది. ఇక్కడ టీడీపీకి బలమైన నేతలు ఉండడమే అందుకు కారణం. వారికి పార్టీ పదవులు ఇచ్చి చంద్రబాబు పార్టీ గేరు మార్చారు. జోరు కూడా పెంచారు. దాంతో టీడీపీకి కొత్త ఏడాదిలో మేలి మలుపు, గెలుపు పిలుపు శ్రీకాకుళం నుంచేనని అంటున్నారు. ఎన్నిసార్లు చెప్పుకున్నా శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు కుటుంబానికి రాజకీయంగా మంచి పలుకుబడి ఉంది. అచ్చెన్నాయుడుని ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ గా సరైన సమయంలో నియమించి అధినేత చంద్రబాబు సరైన నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. అచ్చెన్న విమర్శలు చేయడమే కాదు, వాటిని నిజం అని జనాలు నమ్మించడంలో సిద్ధహస్తుడు. పైగా ఆయన ధాటిని ధీటుగా ఎదుర్కొనే నేతలు శ్రీకాకుళం వైసీపీలో ఎవరూ లేరని చెప్పాలి. వైసీపీకి గట్టి నేతలు ఉన్నా కూడా వారంతా గ్రూపులుగా విడిపోవడం కూడా టీడీపీకి బాగా కలసివస్తోంది. దాంతో అన్నట్లుగా సైకిల్ పార్టీ జోరు ఒక్క లెక్కన పెంచేస్తున్నారు. జిల్లాలో టీడీపీ నాయకులు అంతా 2019 ఎన్నికల నుంచి గుణపాఠం నేర్చుకున్నట్లుగా కనిపిస్తోంది. జిల్లా ప్రెసిడెంట్ గా నొరన్న కూన రవికుమార్ ని చంద్రబాబు నియమించడంతో ఆయన తనదైన శైలిలో వైసీపీని గట్టిగా తగులుకుంటున్నారు. అదే విధంగా ఇప్పటిదాకా అంటీ ముట్టనట్లుగా ఉన్న మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజీ కుటుంబం కూడా ఇపుడు చేతులు కలిపింది. గౌతు లచ్చన్న విగ్రహాన్ని కూల్చేస్తామంటూ మంత్రి సీదిరి అప్పలరాజు చేసిన హడావుడి బూమరాంగ్ అయి టీడీపీని మరింత ఐక్యం చేసింది. ఇంకో వైపు మాజీ మంత్రి గుండా అప్పల సూర్యనారాయణ కుటుంబం కూడా పార్టీ నేతలతో కలసి వీధి పోరాటాలకు రెడీ అయిపోయింది. మొత్తానికి సిక్కోలు టీడీపీ రాజకీయాన్ని ఒక్క తాటిపైకి తేవడంతో అచ్చెన్నాయుడు సక్సెస్ అయ్యారనే చెప్పాలి. ఇప్పటికిపుడు ఎన్నికలు జరిగితే శ్రీకాకుళం జిల్లాలో సగం దాకా ఎమ్మెల్యే సీట్లు టీడీపీ గెలుచుకునే సీన్ ఉందని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. 2019 ఎన్నికల్లో కేవలం రెండు సీట్లకే పరిమితం అయిన పసుపు పార్టీ రెండేళ్ళు కూడా తిరగకుండానే రెట్టింపు బలం పుంజుకోవడమంటే మాటలు కాదు, అదే విధంగా స్థానిక ఎన్నికలు ఎపుడు జరిగినా అధికార వైసీపీకి గట్టి పోటీ ఇవ్వడమే కాదు, సగానికి పైగా సీట్లను తన ఖాతాలో వేసుకోవడానికి పరుగులు తీస్తోంది. వైసీపీలో అనైక్యత, అనుభవ రాహిత్యం మూలంగానే టీడీపీ పుంజుకుంటోంది అని అంటున్నారు. సిక్కోలు కనుక సైకిలెక్కితే ఉత్తరాంధ్రలోని మిగిలిన రెండు జిల్లాలు కూడా అదే బాట పడతాయా అన్నది చూడాలి మరి.



# ప్రభాస్ తో 'రొమాన్స్'కు ఇద్దరూ రెడీ.. కానీ ఒక్కరికే ఛాన్స్!!



పాన్ ఇండియా యాక్టర్ ప్రభాస్.. తన తదుపరి సినిమా సలార్ ప్రకటించిన రోజు నుండి ఆ సినిమాకు సంబంధించిన ఏదొక వార్త రోజూ వైరల్ అవుతూనే ఉంది. ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేయనున్న ఈ ఊరమాస్ మాఫియా యాక్షన్ ప్యాకెడ్ మూవీలో ప్రభాస్ ప్రధానపాత్రలో కనిపించనున్నాడు. ఇంతవరకు ప్రభాస్ సినిమాలలో కనిపించని క్రూరత్వం వయొలెన్స్ ఈ సినిమాలో చూపించనున్నారు మేకర్స్. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ పోస్ట్ నెట్టింట ఎంతటి బజ్ క్రియేట్ చేసిందో తెలిసిందే. కేజీఎఫ్ లాంటి పాన్ ఇండియా సినిమా తర్వాత ఆ డైరెక్టర్ నుండి వస్తున్న సినిమా అంటే అంచనాలు ఊహాకు కూడా అందేలా లేవంటున్నారు అభిమానులు. అలాగే రాధేశ్యామ్ లాంటి క్లాస్ పాన్ ఇండియా లవ్ స్టోరీతో త్వరలోనే థియేటర్లోకి రాబోతున్నాడు డార్లింగ్ ప్రభాస్. అయితే భారీ బడ్జెట్ తో హొంబలే ఫిలిమ్స్ బ్యానర్ పై విజయ్ కిరగందూర్ నిర్మించనున్న ఈ సినిమాలో హీరోయిన్ ఎవరినేది.. ఇంకా తేలని ప్రశ్న. ఇప్పటికే డైరెక్టర్ తో పాటు చిత్రబృందం కథానాయిక వేటలో పడ్డారు. పాన్ ఇండియా లెవెల్ లో ప్లాన్ చేస్తున్నారు కాబట్టి హీరోయిన్ గా బాలీవుడ్ ఇండస్ట్రీకి చెందిన భామనే సెలెక్ట్ చేసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే ఇదివరకే భారత్ భామ దిశాపటాని పేరు విరివిగా వినిపిస్తుంది. కానీ దిశానే అని ఇంకా ఖరారు కాలేదు. ఇక తాజాగా స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ పేరు చర్చల్లోకి వచ్చింది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లకు అవకాశం ఉందట. అయితే బాలీవుడ్ నుండి కత్రినా లేదా దిశా వీరిద్దరిలో ఒకరు మాత్రమే ఫైనల్ అవుతారని వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే మరో హీరోయిన్ గా సౌత్ నుండి ఎంపిక చేస్తారని ఇండస్ట్రీ టాక్. మరి అసలు విషయం తెలియాలంటే మాత్రం అధికారిక ప్రకటన వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే.

# బుట్ట బొమ్మ నెవ్వర్ బిఫోర్ హాట్ లుక్



బాపు శిష్యుడైన త్రివిక్రమ్ పూజాని బుట్ట బొమ్మగా మలిచారు. నిజానికి అల పాత్రలో ఈ ముంబై గాళ్ ట్రెండీగా హాట్ గా కనిపిస్తుందే కానీ.. మరీ పాత కాలం ముత్యాల ముగ్గు సంగీతలా.. రాధాగోపాలం స్నేహలా కనిపించదు. అయినా కానీ మాంత్రికుడు త్రివిక్రమ్ .. రామజోగయ్య శాస్త్రితో కలిసి బుట్ట బొమ్మ అంటూ ఆ సందర్భానికి తగ్గట్టు ఎంతో తెలివైన పదజాలాన్ని వినియోగించారనే చెప్పాలి. ఇక రెగ్యులర్ ఫోటోషూట్లలో మాత్రం పూజా చెలరేగిపోతోంది. నిరంతరం సోషల్ మీడియాల్లో హీటెక్కించే ఫోటోల్ని షేర్ చేస్తోంది ఈ బ్యూటీ. కొద్దిరోజులుగా పూజా హెగ్డే ఇటీవలి ఫోటోషూట్ నుంచి ఓ ఛమక్కు లాంటి ఫోటో అభిమానుల సోషల్ మీడియాల్లో వైరల్ గా మారింది. పూజా లుక్ నెవ్వర్ బిఫోర్ అనిపించేంత హాట్ గా ఉండడంతో ఇది వాట్సాపుల్లోనూ జోరుగా వైరల్ అవుతోంది. పూజా టాప్ టు బాటమ్ టోన్డ్ బాడీతో .. పర్ఫెక్ట్ ఫిజిక్ .. కవ్వించే లుక్ తో మైమరిపించింది. సింపుల్ స్మైల్ తో కిల్లింగ్ చూపులతో కవ్వించేస్తోంది లా. ఇక ఆ గ్రీన్ డిజైనర్ బాడీ ఫిట్ డ్రెస్ తన అందాల్ని పదింతలు ఎలివేట్ చేసిందనే చెప్పాలి. ప్రస్తుతం పూజా .. టాలీవుడ్ లో ప్రభాస్‌తో రాధే శ్యామ్.. అఖిల్ తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రాల్లో నటిస్తోంది. అటు బాలీవుడ్ లోనూ వరుస సినిమాలతో బిజీగా ఉంది.


# సీతా పాప స్మైలిస్తే మాటలు రావ్!-నమ్రత



సూపర్ స్టార్ మహేష్ - నమ్రత జంట గారాల పట్టీ సితారకు ఉన్న సోషల్ మీడియా ఫాలోయింగ్ తెలిసిందే. ఆద్యసితార యూట్యూబ్ చానెల్లో సితార క్యూట్ ఇంటర్వ్యూలు ఇంతకుముందు వైరల్ అయ్యాయి. ఇక సితారకు సంబంధించిన ప్రతి విషయాన్ని నమ్రత శిరోద్కర్.. మహేష్ జంట సోషల్ మీడియాల్లో వైరల్ చేస్తూనే ఉన్నారు. క్యూటీ సితార ఎగ్జయిటింగ్ లైఫ్ స్టైల్ ని ..తన హావభావాల్ని ఫోటోల రూపంలో షేర్ చేస్తూ వాటికి నమ్రత ఇచ్చే క్యాప్షన్లు మురిపెంగా అంతే పోయెటిక్ గా ఉంటాయి. తాజాగా సితార క్యూట్ స్మైల్ పై నమ్రత వ్యాఖ్య వైరల్ గా మారింది. ఆమె(సితార) నవ్వితే మాటలు రావ్ అన్న క్యాప్షన్ తో సితార స్మైలీ ఫోటోని షేర్ చేశారు నమ్రత శిరోద్కర్. దీనికి క్యూటీ అంటూ అభిమానులు సంబరంగా రిప్లయ్ లు ఇస్తున్నారు. సితార ఇంటి బాల్కనీ నుంచి ఆరుబయట కింది వైపు గార్డెన్ లోకి చూస్తోంది. చిన్నారి వోము చిరునవ్వుతో ఎంతో మనోహరంగా ఆహ్లాదంగా కనిపిస్తోంది. ఆ చిరునవ్వుకి ఫిదా కానిది ఎవరు? అన్నట్టు సితార ఇంతకుముందు వాణిజ్య ప్రకటనలో నటించారు. కానీ బాలనటిగా తెరంగేట్రం ఎప్పుడు? అన్నదానిపై నమ్రత కానీ మహేష్ కానీ ఇటీవల ఎలాంటి అప్ డేట్ చెప్పడం లేదు ఎందుకనో!

# నగ్నంగా విరుచుకుపడిన హాట్ షామా

బుల్లి తెర నుంచి వెండితెరకు ప్రమోటైన నటి షామా శికందర్. చాలా మంది ఇతర నటీమణుల్లానే బాలీవుడ్‌లో తనదైన హవా సాగించేందుకు ఈ అమ్మడు గట్టి ప్లాన్ తోనే సిద్ధంగా ఉంది. ఆ క్రమంలోనే షామా వరుస ఫోటో షూట్లతో దుమారం రేపుతోంది. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో షామా చెలరేగుతున్న తీరు సర్వత్రా హాట్ టాపిక్ గా మారుతోంది. ఇటీ వల వరుస పెట్టి వేడెక్కించే ఫోటో షూట్లతో దుమారం రేపిన షామా మాల్దీవుల విహారం నుంచి అగ్గి రాజేసే బికినీ ఫోటోల్ని షేర్ చేసింది. నిన్న మొన్నటివరకూ ఈ విహార యాత్రలో బికినీలన్నిటినీ గ్యాప్ లెస్ గా షేర్ చేసి అంతకంతకు హీట్ పెంచింది. ప్రస్తుతం మరో ట్రెండీ ఫోటోషూట్ తో యువతరంపై మత్తు చల్లుతోంది. షామా ఒక రకంగా మోహిని అవతారంలోకి మారి మాయ చేస్తోందనే చెప్పాలి. నగ్నంగా ఎద అందాలను ఎంతో కళాత్మకంగా ఊల్ జంతు ఛర్మంతో రూపొందించిన షాలువాతో కవర్ చేసింది. ఆ థై సౌందర్యం ఎక్కడా దాచనేలేదు. డార్క్ షేడ్ లైటింగ్ లో షామా అందం పదింతలు ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో ట్రెండింగ్ గా మారింది. షామా కెరీర్ సంగతి చూస్తే..



నిరంతరం టీవీ షోలతో బిజీ గా ఉండే ఈ బ్యూటీ 2019లో థ్రిల్లర్ మూవీ బైపాస్ రోడ్ లో నటించింది. ఆ తర్వాత నటించిన సినిమాలేవీ కోవిడ్ వల్ల రిలీజ్ కాలేదట. ఈ గ్యాప్ లోనే ఇలా యూత్ కి కావాల్సిన ఫోటోట్రీట్ ని ఇచ్చి యంగేజ్ చేస్తోంది.




# ఎ1 ఎక్స్ ప్రెస్: చొక్కా విప్పి గాల్లో ఎగరేసి జోరుమీదున్నాడు!

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ కెరీర్ ల్యాండ్ మార్క్ మూవీ(25వ చిత్రం) ఎ1 ఎక్స్ప్రెస్ త్వరలో రిలీజ్ కి రానుంది. స్పోర్ట్స్ నేపథ్యంలో ఆద్యంతం థ్రిల్లింగ్ ఎంటర్ టైనర్ ఇది. లావణ్య త్రిపాఠి కథానాయికగా నటిస్తోంది. డెన్నిస్ జీవన్ కనుకోలను ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. టిజి విశ్వ ప్రసాద్ - అభిషేక్ అగర్వాల్ - సందీప్ కిషన్ - దయా పన్నెం సంయుక్తంగా .. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ- అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్- వెంకటాద్రి టాకీస్ బ్యానర్లలో నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రీలుక్ పోస్టర్లు ఆకట్టుకోగా.. తాజాగా ఫస్ట్ లుక్ ని చిత్రబృందం రిలీజ్ చేసింది. సందీప్ కిషన్ చొక్కా విప్పి గాల్లో ఎగరేస్తూ మాంచి జోష్ తో కనిపిస్తున్నాడు. హాకీ స్టేడియంలో ఒకటే కోలాహాలం కనిపిస్తోంది. గెలుపు తాలూకా ఆనందం సందీప్ ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది. తాజా పోస్టర్ లో మాకో లుక్ ఆకట్టుకుంది. ఇదివరకూ 6 ప్యాక్ తో అదరగొట్టిన సందీప్ స్పోర్ట్ లుక్ కోసం చాలా హార్డ్ వర్క్ చేసిన సంగతి తెలిసిందే. గేమ్ త్వరలో థియేటర్లలో ప్రారంభమవుతుంది అంటూ ఎ1 ఎక్స్ ప్రెస్ నిర్మాతలు తాజాగా ప్రకటించారు. త్వరలోనే ఈ మూవీ రిలీజ్ కి రానుందని వెల్లడించారు. హాకీ క్రీడాకారుడిగా సందీప్ కిషన్ ఆశ్చర్యపరిచే ప్రదర్శన ఇవ్వనున్నాడని తెలిపారు. హిప్ హాప్ తమీజా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సింగిల్ కింగులం చార్ట్ బస్టర్ గా నిలిచింది. తెలుగు సినీపరిశ్రమలో హాకీ నేపథ్యంలో మొదటి ప్రయత్నమిదే. షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రంలో రావు రమేష్ - మురళి శర్మ- పోసాని కృష్ణ మురళి- ప్రియదర్శి- సత్య తదితరులు నటిస్తున్నారు. కవిన్ రాజ్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రామజోగయ్య శాస్త్రి- సామ్రాట్ సాహిత్యం అందిస్తున్నారు.

# కొత్త ఏడాది అక్కడ మొదలు పెట్టేసిన 'పుష్ప' బ్యూటీ



టాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా అనడంలో సందేహం లేదు. గత ఏడాది సరిలేరు నీకెవ్వరు మరియు భీష్మ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు ప్రస్తుతం అల్లు అర్జున్ తో 'పుష్ప' సినిమాలో నటిస్తోంది. ఇంకా శర్వానంద్ తో ఒక సినిమాను తమిళంలో కార్తీతో మరో సినిమాను కూడా చేస్తోంది. ఈ ఏడాది సౌత్ లో ఈవెం అరడజనుకు పైగా సినిమాలు ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతుంది. ఇంత బిజీగా ఉన్న ఈ అమ్మడు బాలీవుడ్ లో కూడా అడుగు పెట్టబోతుంది. ఒకేసారి రెండు సినిమాల్లో ఈ అమ్మడికి ఆఫర్లు వచ్చినట్లుగా ఆమధ్య ప్రచారం జరిగింది. తాజాగా బాలీవుడ్ మూవీ షూటింగ్ లో ఈమె పాల్గొంటుంది. సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా రూపొందుతున్న మిషన్ మజ్ను సినిమా షూటింగ్ లో రష్మిక పార్ట్ అయ్యిందట. ఈ ఏడాదిని బాలీవుడ్ సినిమాతో రష్మిక ప్రారంభించింది. మిషన్ మజ్ను సినిమాతో పాటు ఈ అమ్మడు బాలీవుడ్ మెగాస్టార్ అమితాబచ్చన్ నటించబోతున్న ఒక సినిమాలో ఆయనకు కూతురుగా కూడా నటించేందుకు ఎంపిక అయ్యింది. ఈ రెండు సినిమాలు కూడా ఈ ఏడాది లోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ రెండు సక్సెస్ అయితే బాలీవుడ్ నుండి ఈ అమ్మడికి వరుసగా ఆఫర్లు వచ్చే అవకాశం లేకపోలేదు. అందుకే సౌత్ లో కాస్త సినిమాల ఎంపిక ను ఈవెం తగ్గించిందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సౌత్ ప్రేక్షకులు మాత్రం ఈవెం బాలీవుడ్ కు వెళ్లడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com